

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 6-7-2025 పేజీలు: 20


### గిరి ప్రదక్షిణకు

## పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూలై 5, మేజర్ న్యూస్:** ఈ నెల 9 వ తేదీ న జరిగే సింహాచల వరాహ లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం విసి హాలులో కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది 5 లక్షలు మంది భక్తులు వచ్చారని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 5 నుంచి 6 లక్షలు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ సాగే ప్రాంతమంతా లైటింగ్, త్రాగునీరు, 500 టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా 35 మెడికల్ క్యాంపలు ఏర్పాటు చేస్తున్నామని, 10 అంబులెన్స్ లు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. భక్తులు అప్పుఘర్ వద్ద మాత్రమే (తరువాయి 2వ పేజీలో)

### ఎంవీపీలో క్రైం ప్రాపర్టీ

## గల్లంతు?



- 17 వాహనాల జాడ మిస్టరీ
- ఈ వాహనాలను బహిరంగ వేలంలో విక్రయించేందుకు సన్నాహాలు
- 10 నెలల క్రితం గాదిరాజు ప్యాలెస్ పక్క స్థలంలో వాహనాల పార్కింగ్
- రెండు నెలల క్రితం మాయమైనా.. వాటి ఊసే లేదు
- ఇంటి దొంగలపైనే అనుమానం వ్యక్తం
- ఎంవిపి లా అండ్ ఆర్డర్ పోలీసుల నిర్వహకం..!
- ఆ ముగ్గురి పైనే నిఘా వర్గాలకు అనుమానం ?

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

సరైన రికార్డులు లేనివి, ఎవరికి సంబంధంలేని వాహనాలను బహిరంగ వేలం వేసేందుకు సిద్ధమవుతున్న పోలీసులకు బిగ్ షాక్ తగిలింది. వేలం వేయాల్సిన వాహనాలు గల్లంతు కావడంతో పోలీసులు ఒక్కసారిగా అవాక్కయ్యానట్లు తెలుస్తోంది. మొత్తం 17 వాహనాలు ఒక్కసారిగా మాయమయ్యాయినట్లు సమాచారం? దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు భోగట్టా. వాహనాలు (తరువాయి 2వ పేజీలో)



### 10న మెగా పేరెంట్స్ డే నిర్వహణకు

## విస్తృత ఏర్పాట్లు



- జిల్లాలో పాఠశాలలకు రూ. 61 లక్షల నిధులు విడుదల
- పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ డే
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జూలై 5, మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తలిదండ్రుల దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ డే, తల్లికి వందన అమలుపై శనివారం కలెక్టరేట్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన (తరువాయి 2వ పేజీలో)

### ఆసుపత్రి ఫీజులు ప్రజలకు

## అందుబాటులో ఉంచండి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి ఫీజులు ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఏ ఎం జి ఫౌండేషన్ ప్రతినిధులతో శ్రీహరిపురం ఎఫ్ఆర్ యు ఆసుపత్రిని సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధి విధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ తో కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఏ ఎం జి ఫౌండేషన్ వారు నిర్వహించేందుకు (తరువాయి 2వ పేజీలో)

## భారీగా డ్రగ్స్ పట్టివేత..



- 25 గ్రామాల కొకైన,నగదు, వాహనాలు సీజ్
- డ్రగ్స్ పై వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చీ
- నిందితుల అరెస్టు, రిమాండ్ కు తరలింపు
- కొనసాగుతున్న త్రి టౌన్ పోలీసుల విచారణ

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

పోలీసుల ఆకస్మిక తనిఖీలు చేపట్టి డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.ఈనెల 4న అర్ధరాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పి.పైడయ్య కి కొకైన్, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా విషయమై రాబడిన (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## భారీగా డ్రగ్స్ పట్టివేత..



నమ్మదగిన సమాచారంతో పోలీసుల అప్రమత్తమయ్యారని చెప్పారు.ఈమేరకు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పై అధికారులకు తెలియపరిచి,వారి ఉత్తర్వుల పై మధ్యవర్తులు, వారి యొక్క సిబ్బంది ఎస్సై సురేష్ కుమార్ సిబ్బంది, హెచ్ సి నారాయణ, పిసిలు రవికుమార్,అప్పారావు మొదలగువారితో ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డు ఎన్. సి.సి ఆఫీస్ ప్రక్కన గల ఖాళి స్థలం వద్దకు చేరుకోగా అప్పటికే అచ్చట ఆగి ఉన్న ఓ కారును కారును చుట్టుముట్టి అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను ఒకరి నుండి మరొకరిని వేరు చేసి ప్రశ్నించడం జరిగిందన్నారు. మొదట తడబడి తర్వాత వారిలో మొదటి వ్యక్తి తనంతట తానుగా తన పేరు అక్షయ్ కుమార్ అని తన స్నేహితులైన రఘు, కృష్ణ చైతన్య, గౌతంలతో కలిసి మత్తు కలిగించే కొకైన్ ను సేవించే ఉద్దేశంతో తనకు తెలిసిన తోమాస్ డిజమాన్ తో 25 గ్రాములను తెప్పించుకుని, దానికి వారు అందరం రూ. .3,60,000లు కలెక్ట్ చేసుకున్న డబ్బులను కాష్ రూపంలో థామస్ కు ఇస్తామని చెప్పికొకైన్ పంపించమని ఢిల్లీలో ఉన్న ప్రిన్స్ అనే వ్యక్తి కి ఫోన్ ద్వారా తెలియపరచాగా, సదరు ప్రిన్స్ తోమాస్ డీజమాన్ చేత 25 గ్రాముల కొకైన్ ను పంపించినట్లు తెలిపారన్నారు. లొకేషన్ వాట్సాప్ ద్వారా తెలుసుకుని మద్దిలపాలెం ఇంజనీరింగ్ కాలేజీ ఆర్చ్ వద్దకు వచ్చి అక్షయ్ అనే వ్యక్తి కొరకు వేచి ఉండగా అక్షయ్ తన యొక్క కారులో వచ్చి థామస్ ను ఎక్కించుకుని ఎన్. సీసీ ఆఫీస్ ప్రక్కన ఉన్న ఖాళి ప్రదేశములో డైరీ లో దాచి పెట్టిన కొకైన్ ను తీసుకుని ఇద్దరు కారులో వెల్లిపోవుటకు ప్రయత్నం చేయుచుండగా అప్పుడే పోలీసులు వారిని చుట్టుముట్టడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 25 గ్రాముల కొకైన్, 3 సెల్ ఫోన్ లు, ఒక కారును సీజ్ చేయడమైనదని పేర్కొన్నారు.తదుపరి దర్యాప్తు నిమిత్తం అరెస్ట్ చేసిన ముద్దాయిలను ఫోర్త్ ఏసిజేఎం ముందు హాజరు పరిచి జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందన్నారు.

## చిన్న శ్రీను ఇంటికి కురసాల



**విజయనగరం టౌన్, జూలై 5, మేజర్ న్యూస్:** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నివాసం అయిన సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్ లో శనివారం అల్పాహారం విందుకు మాజీ మంత్రివర్యులు, వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు హాజర య్యారు. ఆయన తో పాటు మాజీ అరుకు పార్లమెంట్ సభ్యురాలు బొడ్డేటి మాధవి, మరియు మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మరియు ప్రస్తుత అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ ఉన్నారు. ముందుగా ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) కురశాల కన్నబాబు కి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం పార్వతీపురంలో జరిగే విస్తృతస్థాయి సమావేశానికి పయనమయ్యారు.

(మొదటి పేజీ తరువాయి)

## పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

సముద్ర స్నానం చేయాలన్నారు. అక్కడ అన్ని ఏర్పాటు చేస్తున్నామని,రెండు షిఫ్ట్ లలో 25 మంది చొప్పున గజ ఈతగాళ్ళు ను, సముద్రంలో బోట్లను సిద్ధం చేస్తున్నట్లుగా కలెక్టర్ వెల్లడించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, బందోబస్తు, భక్తులు కొబ్బరికాయలు కొట్టడానికి ఆడివివరం వద్ద 60 పాయింట్లు తోపాటు మరో చోట పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. కొండపైకి వెళ్లే భక్తులు కోసం 50 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. %+జఎష% ఆధ్వర్యంలో 130 డ్రింకింగ్ వాటర్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నా నన్నారు. ఏర్పాట్లపై ఆర్ అండ్ బి శాఖ,విద్యుత్,శాఖ అధికారులు సర్టిఫికెట్ లు ఇవ్వాలన్నారు. క్రేన్ తగలడం వలన తొలి పమంచా వద్ద షెడ్డు కూలిందనీ , దేవస్థానం అధికారులు చేపట్టారని కలెక్టర్ వివరించారు. ప్రణాళిక ప్రకారం ముందుగానే ట్రాఫిక్ డైవర్షన్ వివరాలను ప్రజలకు ప్రకటనల ద్వారా వెల్లడించడం జరుగుతుందన్నారు .

### స్వర్ణాంధ్ర సాధనకు సంకల్పంతో కలిసి నడుద్దాం...

స్వర్ణాంధ్ర 2047 సాధించడానికి విజన్ ఏక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిలో విజన్ ఎక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధించాలంటే పేదరిక నిర్మూలన అవసరమని కలెక్టర్ వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు పి4 విధానం తీసుకువచ్చారు.జిల్లాలో సుమారు 73 వేల 452 బంగారు కుటుంబాలను గుర్తించామని కలెక్టర్ వెల్లడించారు. వీరిని 10 శాతం ఉన్నత వర్గాలు ఎడాప్ట్ చేసుకోవాలని తెలిపారు. సమాజంలో ఉన్న ఉన్నత వర్గాలు బంగారు కుటుంబాలను ఎడాప్ట్ చేసుకోవడానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## అందుబాటులో ఉంచండి

ఆసక్తితో ముందుకు రావడం సంతోషదాయకమని, ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో ఉంచేలా తక్కువ ఫీజులు వసూలు చేయాలని, వారికి శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి నిర్వహణపై కొన్ని ప్రతిపాదనలను సూచించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కమిషనర్ సూచనలపై ఏఎంజీ ప్రతినిధులు వారి ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే విషయాన్ని మరల తెలియపరుస్తామని కమిషనర్ కు తెలిపారు. ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి కి సంబంధించిన అంశంపై గతంలో కౌన్సిల్లో చర్చించామని దానికి అనుగుణంగా ప్రజలకు ఎఫ్ ఆర్ యు సెంటర్ లీజు అగ్రిమెంట్, ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవల యొక్క ఫీజుల వసూలు, మెరుగైన వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

## విస్తృత ఏర్పాట్లు

మాట్లాడుతూ ఈనెల 10 తేదీన 2900 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసారు. జిల్లా లో 1.07 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. 2900 పాఠశాలల్లో మోగా పేరెంట్స్ డే నిర్వహణకు రూ.61 లక్షల 11 వేల నిధులు పాఠశాలలకు విడుదల చేసామన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థుల తలిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పండగ వాతా వరణంలో పేరెంట్స్ డే జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి తగిన సామర్థ్యాలపై చర్యలు చేపట్టామని చెప్పారు. విద్యార్థుల విద్యా తలిదండ్రుల చర్చించడం జరుగుతుందన్నారు. తలిదండ్రుల దినోత్సవం నిర్వహణలో పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతీ మండలాలనికి పేరెంట్స్ డే నిర్వహణకు మండల ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పాఠశాలల్లో రాష్ట్రీయ స్వాస్థ్య కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. బాలికల రక్షణ, సైబర్ క్రైమ్, ఆరోగ్యం, డ్రగ్స్ వద్దు బ్రో, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పిస్తారన్నారు. తల్లికి వందానం ప్రోత్సాహకాన్ని మొదటి విడతలో 1లక్ష 56 వేల 182 మంది విద్యార్థులకు 1 లక్ష 52 వేల,053 మంది తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేనివారికి సరిచేసి రెండవ దశలో ఈనెల 10వ తేదీన తల్లికి వందనం జమ చేయడం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్ మీట్లో రగవల్లులు, క్రీడలు నిర్వహిస్తారని చెప్పారు. అదే విధంగా జరుగుతుందని అన్నారు. అల్లూరి సీతారామ రాజు ఆకాంక్ష జిల్లా కావడం వలన నీతి ఆయోగ్ రూ.10 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఆయా నిధులను విద్యాభివృద్ధికి వ్యయం చేస్తామన్నారు. జిల్లాలో ఐదు మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, రెజ్లింగ్ తదితర క్రీడలలో శిక్షణ అందిస్తామన్నారు. ప్రత్యేకంగా ఫిజికల్ డైరెక్టర్లను, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ అందించి జాతీయ, అంతార్జాతీయ క్రీడలల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తామన్నారు. గతంలో మాదిరిగా సూపర్ 50 తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి శిక్షణ అందిస్తామన్నారు. మనబడి మన భవిష్యత్తు కింద భవనాలు లేని 436 పాఠశాల గుర్తించి రూ.56 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించామని అన్నారు. ప్రస్తుతం అత్యవసరంగా మండలానికి మూడు పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో వసతి, నాణ్యమైన భోజన సదుపాయాలు, వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు పర్యవేక్షణకు ఐటిడిఏ మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేసారు. వారపు సంతల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయిస్తామని అన్నారు...

# ఎంవీపీలో క్రైమ్ ప్రాపర్టీ గల్లంతు?

ఎవరు మాయం చేశారు, ఇందులో ఎవరి ప్రమేయం ఉంది అని తెలుసుకునే కోణంలో విచారణ కొనసాగుతుంది. ఇక విషయానికి వస్తే ఎంవిపి కాలనీ క్రైమ్ సంబంధించి ప్రాపర్టీ రెండు నెలల క్రితం గల్లంతయ్యింది. ఎంవిపి పోలీస్ స్టేషన్లో సెల్లర్ లో అటువంటి వాహనాలు పెట్టేందుకు స్థలం చాలక పోవడంతో లా అండ్ ఆర్డర్ పోలీసుల ద్వారా గాదిరాజు ప్యాలెస్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో సుమారు 17 వాహనాలు తరలించి అక్కడ పార్కింగ్ చేయడం జరిగింది. ఇది జరిగి సుమారు పది నెలల పైన అవుతుంది.ఇదిలా ఉండగా రెండు నెలల క్రితం నుంచి అక్కడ ఉంచిన 17 వాహనాలు కనిపించకపోవడంతో క్రైమ్ పోలీసులు షాక్ అయ్యారు. దీంతో పోలీసు సొత్తును మింగేసిన వారు ఇంటి దొంగలే అయి ఉంటారనే

ప్రచారం జరుగుతుంది. రెండు నెలలుగా అంతు పట్టని మిస్టరీగా మారింది ఈ వ్యవహారం. ఆ 17 వాహనాలను గుట్టుచప్పుడు కాకుండా పోలీసులే తరలించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక ప్రక్క పోలీసు బాస్ అవినీతి పై యుద్ధం చేస్తుంటే మరో పక్క ఆ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ అడ్డుగోల మింగేస్తున్న అనకొండలు ఎక్కువైపోయారు.ఒకే వారం లో పదుల సంఖ్యలో అవినీతికి పాల్పడిన సిబ్బంది పై సస్పెన్షన్లు వేటు వేసిన భయం లేకుండా పోయింది. పోలీసు శాఖలో 17 క్రైం ప్రాపర్టీ జాడ పై నోరు మెదపని ఎంవిపి లా అండ్ ఆర్డర్ పోలీసుల తీరుపై అనుమానాల వ్యక్తం అవుతున్నాయి. కనిపించకపోయినా వాహనాలు లెక్కలు తారుమారు కావడం పట్ల సందేహాలు వ్యక్తమవుతున్నాయి.పోలీసు ప్రాపర్టీ కే పోలీసు బద్రత కరువు కావడంతో సిగ్గుతో తల దించుకోవలసిన పరిస్థితి ఏర్పడ్డాయి.నేడో రేపో అక్షన్ వేసి తహసీల్దార్,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సమక్షంలో వేయవలసిన వాహనాలు ఇప్పుడు లేవు.. ఏమైనట్లు అని సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఈ పని చేసింది ఇంటి దొంగలే..?

ఈ పని చేసింది పోలీసు శాఖలో పనిచేస్తున్న వ్యక్తులే అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.త్వరలో రిటైర్ అయ్యే లా అండ్ ఆర్డర్ ఓ అధికారి తో ఒక సిబ్బంది మరొక వ్యక్తి కలిసి ఇక్కడ ఉన్న 17 వాహనాలని గుట్టు చప్పుడు కాకుండా మాయం చేసినట్లు ఇప్పుడు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అక్కడ ఉన్న వాచ్ మెన్ ను స్టేషన్ పోలీసులు ఖాళీ స్థలంలో 17 వాహనాలు వాహనాలు కనిపించకపోవడంతో ప్రశ్నించడం జరిగినట్లు సమాచారం. మీ పోలీసులే ఇక్కడ ఉన్న వాహనాలను తరలించినట్లు వాచ్మెన్ సమాధానం చెప్పినట్లు సమాచారం .దీంతో ఒక్కసారిగా పోలీసులు అవాక్కయ్యారు. అయితే ఈ పని చేసింది పోలీసు శాఖలోని సిబ్బంది అని గుర్తించిన స్టేషన్ అధికారులు దీనిపై కేసు నమోదు కాబడి విచారణ ప్రారంభించడం జరిగింది.ఇటువంటి వాహనాలను సంబంధిత ఎమ్మార్వో అనుమతి తీసుకుని,వెహికల్ ఇన్స్పెక్టర్ వచ్చి ఆ వాహనాలకి ఫలానా రేటు కడతాడు.అనంతరం పోలీసుల సమక్షంలో పబ్లిక్ వేలం వేసి,ఈ వాహనాలను విక్రయించడం జరుగుతుంది.ఇప్పుడు క్రైమ్ ప్రాపర్టీ గల్లంతు కావడంతో అందరి చూపు ఆ ముగ్గురు పైనే ఉంది. ఇప్పటికే ఈ కేసు పై సీఐ విచారణ ప్రారంభించారు. రెండు నెలల క్రితం ఈ ప్రాపర్టీ గల్లంతైనట్లు గుర్తించిన పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.అసలు దొంగలు ఈ వాహనాలను గుట్టుగా స్క్రాప్ కు తరలించారనే బహిరంగ ఆరోపణలు కూడా వస్తున్నాయి అక్కడ పని చేసే అధికారి పై అనేక గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా నగర పోలీసు కమిషనర్ పోయిన క్రైం ప్రాపర్టీ బైక్స్ దొంగిలించిన మహా ఘనలను గుర్తించాలని కోరుతున్నారు..!




# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- జులై 9 న దేశవ్యాప్త కార్మిక**
**- రైతు సమ్మెను జయప్రదం చేయాలి**
**: సీఐటీయూ ఆటోజాతా ప్రచారం**




**అచ్యుతాపురం, జులై 5, మేజర్‌న్యూస్:** లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9 న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె ప్రచార జాత అచ్చుతాపురం ఎస్ ఈ జడ్, ఫార్మా పరిశ్రమల వద్ద, తిమ్మరాజుపేట ,హరిపాలెం గ్రామాల్లో సమావేశాలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము ,రైతు సంఘం నాయకులు కర్రి .అప్పారావు, కౌలు రైతు సంఘం నాయకులు కే. రామసదాశివరావు మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక , రైతు సంఘాలు జులై 9 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని, అసంఘటితరం కార్మికులకు సమగ్రచట్టం ఫార్మా ఎస్. ఈ. జెడ్ లో పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె .సోమ నాయుడు ,ఆటో యూనియన్ నాయకులు తట్ట. రాజు, ఎస్. రామ్ నాయుడు, ఆర్. సత్తిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 784 కేసులు పరిష్కారం

**నర్సీపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో శనివారం నర్సీపట్నం కోర్టు సముదాయ ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న 784 కేసులు పరిష్కరించారు. ఎక్కువ స్థాయిలో కేసుల పరిష్కారానికి నర్సీపట్నం సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి



షియాజ్ ఖాన్ విశేష కృషి చేశారు. గడచిన కొన్ని దినములుగా పోలీసు, అటవీ, ఎక్సైజ్ అధికారులతోనూ, రెవిన్యూ న్యాయవాదులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సాధ్యమైనంత ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేశారు. ఇరు వర్గాల కక్షిదారులను సంప్రదించి కేసులు పరిష్కారం అయ్యేలా అధికారులను ఆశించినట్లుగానే శనివారం జరిగిన లోక్ అదాలత్ లో ఎక్కువ స్థాయిలో కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి డి శ్రీ భరణి, నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు. రేవతమ్మ గోవిందరావు మరియు పోలీసు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**- అల్లూరి సెంటర్‌గా నామకరణం చేసిన స్పీకర్ అయ్యన్న**
**- క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో రూ.25 లక్షల వ్యయంతో పార్కు నిర్మాణం**



**నర్సీపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్ద బొడ్డేపల్లి వంతెన వద్ద నర్సీపట్నం క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు, కృష్ణ ప్యాలెస్ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త జి.వి బంగారు రాజు ( బంగారం ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పి తుహిన్ సిన్హా ప్రారంభించారు. నర్సీపట్నం క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నర్సీపట్నం ముఖ ద్వారంలో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, సుందర మైన పార్కును నిర్మించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి.భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవం వైపు నడిపించే స్పూర్తిని అందించిన తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు . అల్లూరి 128వ జయంతి సందర్భంగా ఆ వీరుని దేశభక్తిని, ప్రజా పోరాటాన్ని స్మరించుకుందాం అంటూ అయ్యన్న సభకు విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అల్లూరి చరిత్రను విద్యార్థి విద్యార్థులు తెలుసుకోవాలని ఆయన అడుగుజాడల్లో కొంచమైనా నడాలని పిలుపునిచ్చారు. భావితరం విద్యార్థినీ విద్యార్థులు తెలుసుకోవాలని కోరారు. అల్లూరి విగ్రహానికి ఎదురుగా వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తామని . విగ్రహం వెనుక భాగంలో 50 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామన్నారు. ఇకనుంచి ఈ ప్రాంతాన్ని అల్లూరు సీతారామరాజు సెంటర్ గా పిలవాలని, ప్రజలు తమ అడ్రస్ లో కూడా అల్లూరి సీతారామరాజు సెంటర్ గా పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు . అల్లూరి సీతారామరాజు సెంటర్ ను పవిత్రంగా చూసుకోవాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ చెందిన ప్రముఖులు అధ్యక్షులు జీవి బంగార్రాజు (బంగారుబాబు, ) సెక్రెటరీ చక్రపాణి రాజు. ట్రెజరర్, జంపన నాగేంద్ర రాజు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ చంటిబాబు రాజు, తంగేడు దత్తుడు సీతబాబు, కోటఉరట్ల మాజీ వైస్ ఎంపీపీ సత్తిబాబు రాజు, ఆర్డీవో వివి రమణ . డీఎస్పీ శ్రీనివాసరావు. కమిషనర్ సురేంద్ర. ఎమ్మార్వో రామారావు. ప్రైవేట్ స్కూల్స్. కళాశాలల కరస్పాండెంట్లు. విద్యార్థిని విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ దృష్టికి వజ్రగడ విష జ్వరాలు

**తక్షణమే వైద్య సేవలు అందించి జ్వరాలు అదుపు చేయాలి**
**: స్పీకర్ అయ్యన్న**



**నర్సీపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామంలో కొన్ని రోజులుగా గ్రామ ప్రజలు విష జ్వరాల ప్రభావంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని బాధితులు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో నెలకొన్న ఆరోగ్య సమస్యలపై సమాచారం అందిన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించి ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సంప్రదించి, తక్షణమే వజ్రగడ గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించాల్సిందిగా ఆదేశించారు. ఆయన సూచనల మేరకు శనివారం గ్రామంలో వైద్య శాఖ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించింది. ఈ మెడికల్ క్యాంపులో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వీరజ్యోతి, ఎస్ఇఓ ఎన్.రమణ, డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించింది. జ్వరం లక్షణాలు గల వారిని పరీక్షించి అవసరమైన మందులు అందించడమే కాక, విష జ్వరాలు వ్యాపించకుండా ఉండేందుకు పాటించాల్సిన జాగ్రత్తల గురించి కూడా వారికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యువత, మహిళలు, పెద్దలు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రావికమతం మండల నూతన సర్వేయర్‌గా శ్రీనివాస్



**రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్:** మండల నూతన సర్వేయర్ గా సిహెచ్ శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కోటవురట్ల మండలం నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు . ఇంతవరకు ఇక్కడ పనిచేస్తున్న సర్వేయర్ పి సురేష్ చీడికాడ మండలం బదిలీ అయ్యారు. అలాగే మండలంలో 22 గ్రామ సచివాలయాలకు గాను 14 సచివాలయల సర్వేయర్లు కూడా బదిలీ అయ్యారు. వీరి స్థానంలో కొత్త సర్వేయర్లు రావలసి ఉంది.

# ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కబ్జా..

**సబ్బవరం, జూలై 5, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో రోడ్డు ప్రక్కన గతంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉండేది. ఆసుపత్రి స్థలం సుమారు 1 ఎకరం ఉంటుంది. ఆ స్థలంలో కొంతమంది వ్యక్తులు కొంత జాగా ఆక్రమించుకొని ఆ స్థలంలో షాపులు కట్టుకున్నారు. ఈ విషయంపై సబ్బవరం తాహశిల్దార్ కి, ఆర్ ఐ, వీఆర్వో వీరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. షాపులు కట్టే వారిపై రెవెన్యూ సిబ్బంది ఎటువంటి చర్య తీసుకోలేదు.. ఈ స్థలం దగ్గరలోనే పోలీస్ స్టేషన్, ఎండిఓ ఆఫీసు, తాహశిల్దార్ ఆఫీస్ ఉన్నవి. పోలీసు వారు యాక్సిడెంట్ బళ్ళు, సీజింగ్ చేసి న బైకులు, ఆటోలను ఆ స్థలంలో పెట్టి ఉంచారు. ఆ స్థలం దేనికి ఉపయోగపడకుండా ఉంటుంది. సబ్బవరం గ్రామ ప్రజలు ఈ స్థలంలో అన్న క్యాంటీన్ మరియు ప్రభుత్వానికి సంబంధించిన ఆఫీసులను కట్టమని గ్రామ ప్రజలు అందరూ కోరుతున్నారు.



# బెస్ట్ ఏఎన్‌ఎం గుణ లక్ష్మికి ఘన సన్మానం



**మునగపాక, జులై 5, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో ఏ ఎన్ ఎం గా వెలగా గుణ లక్ష్మి కరోనా సమయంలో, మరియు గ్రామానికి అనేక సేవలు అందించారు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ బదిలీల్లో భాగంగా నాగులపల్లి నుంచి హరిపాలెం పిహెచ్సి కి బదిలీ అవ్వడంతో నాగులపల్లి గ్రామ పెద్దలు, యువకులు, శనివారం ఘన సన్మానం నిర్వహించారు, సన్మాన గ్రహీత ఏఎన్ఎం గుణ లక్ష్మి మాట్లాడుతూ నేను సామాన్య రైతు కుటుంబంలో జన్మించి రైతులు ప్రజల కష్టసుఖాలు తెలుసని, వారి ఆరోగ్య సమస్యలను తీర్చడమే మా బాధ్యతని అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లపు భాస్కరరావు, కర్రీ సత్యనారాయణ, మల్ల ఉమాకాశి మహేష్ , భీమరశెట్టి భాస్కరరావు, కర్రి వాసు, మల్ల ధన, మొల్లేటి రాంజీ , ఆశ వర్కర్స్ పి శివ,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

**I, SHAIK DEVI (Old Name) C/o. Shaik Ismail,** D.No.26-4-34, Kummari Veedhi, Vizianagaram District, Andhra Pradesh, Pin-535002. I am Changing my name from **SHAIK DEVI (Old Name)** to **S.K. MUMATAJ (New Name).** Henceforth I am being called as **S.K. MUMATAJ** for all purposes.

## కూటమి ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట



**నెల్లిమర్ల, జూలై 5, మేజర్ న్యూస్:** కూటమి ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. నెల్లిమర్ల మండలంలోని కొత్తపేటలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా సామాజిక పింఛన్లు పెంపు, దీపం-2 పథకం, తల్లికి వందనం అమలు చేశామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో జమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, జిల్లా నాయకులు సువ్వాడ రవి శేఖర్, గేదెల రాజారావు, నాయకులు బొంతు వెంకటరమణ, గురాన అసిరినాయుడు, రెడ్డి వేణు పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రల పట్ల సానుభూతి చూపిన ప్రజాప్రతినిధులు



**బాడంగి, జూలై 5, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో పని చేస్తున్న క్లాప్ మిత్రులు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటింటికీ వెళ్లి సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలించడమే కాకుండా, గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ నిరంతరం శ్రమిస్తున్నారు. అయితే పంచాయతీకి అవసరమైన నిధులు అందకపోవడం వల్ల క్లాప్ మిత్రులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల వారి కుటుంబ పోషణకు వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి , ఎంపీటీసీ పాలవలస గౌరు తమ వ్యక్తిగత నిధుల నుండి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. శనివారం వారు తమ సొంత డబ్బులతో ముందస్తుగా రెండు నెలల జీతాలుగా మొత్తం రూ. 24,000/- (12,000 + 12,000) క్లాప్ మిత్రులకు అందజేశారు. ఈ సహాయ చర్య గ్రామంలో ప్రజాప్రతినిధుల బాధ్యతా భావాన్ని మరియు సామాజిక విలువలను ప్రతిబింబిస్తోంది. వారు తీసుకున్న ఈ ఉదార నిర్ణయం ఇతరులకూ ప్రేరణగా నిలుస్తోంది. పంచాయతీలకు తగిన నిధులు సమయానికి విడుదలై, గ్రామీణ పారిశుధ్య సేవలు అంతరాయం లేకుండా కొనసాగాలని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

## ఈఓపిఆర్‌డిగా సిహెచ్ రామునాయుడు.



**మెరకముడిదాం జూలై 5 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల పంచాయతీ విస్తరణాధికారి గా చందక. రామునాయుడు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం నుండి ఇక్కడకు బదిలీ పై వచ్చారు. ఇది వరకు గర్భాము ఈ ఓ ఐ. విశ్వనాథం ఇన్చార్జి ఈ ఓ పి ఆర్ డి గా ఇంతవరకూ విధులను విర్వహించారు.




## బొండపల్లి రమేష్‌ను సత్కరించిన ఎమ్మెల్యే బేబీ నాయన



**బొబ్బిలి, జూలై 5, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం, అగురు వీధికి చెందిన బొండపల్లి రమేష్ గత వారం ఢిల్లీలో జరిగిన బాడీ బిల్డింగ్ కాంపిటీషన్లో పాల్గొన్నారు. జూనియర్ క్లాసిక్ ఫిజిక్ విభాగంలో 4వ స్థానం మరియు జూనియర్ మెన్ ఫిజిక్ విభాగంలో 5వ స్థానం సాధించారు. అనంతరం బొబ్బిలి కోటలో శనివారం బొబ్బిలి కోట లో బొండపల్లి రమేష్ ను ఎమ్మెల్యే బేబినాయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందు ముందు ఇంకా ఎన్నో పోటీలలో పాల్గొని, బొబ్బిలి పేరు నిలబెట్టాలని అన్నారు.

## 20న పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల ఎన్నికలు



**బాడంగి, జూలై 5, మేజర్ న్యూస్:** బాడంగి మరియు తెర్లాం మండలాలకు చెందినఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు బాడంగి తాలుకా యూనిట్ అధ్యక్షులు యడ్ల శ్యామలరావు తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికలు పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘంతో సంబంధమున్న ఎన్నికలు కావడంతో, జిల్లా స్థాయిలోని ప్రముఖులైన సంఘం అధ్యక్షులు సిహెచ్ మురళీ, ఎ. సురేష్, ఎన్. అర్జున్ రావు, మరియు పిఎం. రవికుమార్ గారు ఇటీవల సమావేశం నిర్వహించి ఈ ఎన్నికలపై గత నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాడంగి పి.ఆర్.(పి.ఐ.యు) సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగే ఎన్నికలు ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 3 గంటలు నుండి సాయంత్రం వరకు కొనసాగనున్నాయి. ఎంపిక ప్రక్రియ లో అదే రోజు నామినేషన్ల స్వీకరణ ఉపసంహరించడం, ఓటింగ్, తదితర కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ ఎన్నికల ద్వారా పంచాయతీ రాజ్ శాఖలో పనిచేస్తున్న మినిస్టీరియల్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులను ఎంపిక చేయనున్నారు కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రెండు మండలంలోని అన్ని శాఖల ఉద్యోగులు హాజరవ్వాలని బాడంగి యూనిట్ ఎన్నికల అధికారి పి ఎమ్ రవికుమార్ మరియు బి. లక్ష్మణ్ రావు కోరారు

## లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం



**బొబ్బిలి, జూలై 05, మేజర్ న్యూస్:** లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం లభిస్తుందని,ఈ మేరకు శనివారం సుమారు 69 కేసులు పరిష్కారం చేయడం జరిగిందని జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి టి వి రాజేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి కోర్టు భవనం లో రెండు బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు 69 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెండవ బెంచ్ శ్రీమతి హేమా శ్రవంతి జానకీ రాం, న్యాయవాదులు సిహెచ ఎల్ వి ప్రసన్న కుమార్,ఆర్ ఎల్ వి ప్రసాద్ ,ఎం ఆనంద్ కుమార్, పోలీసులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మీకాపల్లి పంచాయతీలో శానిటేషన్ డ్రైవ్



**కొత్తవలస, జూలై 4, మేజర్ న్యూస్ :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల తుమ్మీకాపల్లి పంచాయతీ లో వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు సర్పంచ్ విరోతి కొండలరావు,పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్,,పీహెచ్సి సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం కాలువలు పూడిక తీత, ఓవర్ హెడ్ ట్యాంక్స్ దగ్గర క్లీనింగ్ తదితర పారిశుద్ధి పనులను చేశారు , క్లోరినేషన్, కాలువల్లో దోమలు నిర్మూలన కి ఏబేట్ దోమలు మందు స్ప్రేయింగ్, సీతంపేట, తుమ్మీకాపల్లి గేట్ దగ్గర వాటర్ ట్యాంక్స్ క్లోరినేషన్, మరియు సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, టైఫయిడ్, పచ్చ కామెర్లు, డైయేరియా పై ప్రజలకి అవగాహనా కల్పించిన్నట్లు హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ సత్యారావు మాట్లాడుతూ వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పంచాయతీ, హెల్త్ డిపార్ట్మెంట్, రూరల్ వాటర్ సప్లై సిబ్బంది సమన్వయమ్ తో శానిటేషన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, శరీరం పై దద్దుర్లు, రక్త ప్రసరణ వంటి లక్షణాలు కనబడితే డెంగీ వ్యాధిగా అనుమానించవచ్చునని తెలిపారు. ఇంటి ముందు నీటి నిల్వలు లేకుండా చూడాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, లేకుండ చూడాలని ఫ్రై డే డ్రై డే పాటించాలని తెలిపారు. అందరూ కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, వేడి వేడిగా ఉన్నపుడే తినాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వి. కొండలరావు, సెక్రటరీ రాజ్ కుమార్, హెచ్. ఎస్. ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎమ్. ఎల్. హెచ్. పి. కామేశ్వరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్, ఏ. ఎన్. ఎమ్. జ్యోతి, ఆశ వర్కర్స్ వెంకట లక్ష్మి, విజయలక్ష్మి, జగదీశ్వరి, దత్తి లక్ష్మి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోర్టు రద్దుతో కార్మికులకు తీవ్ర అన్యాయం

### 9న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె



పూసపాటిరేగ, జూలై 5, మేజర్ న్యూస్బీ కేంద్ర ప్రభుత్వం విధించిన లేబర్ కోర్టు రద్దుతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని లేబర్ కోర్టు రద్దును పునరుద్ధరించేలా అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఈ నెల 9న దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయడమే ముఖ్యమని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరామమ్మ పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరామమ్మ సంఘం నాయకులు టీవీ రమణ, సూర్యనారాయణలతో కలిసి విలేకరుల సమావేశాన్ని పూసపాటిరేగలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లేబర్ కోర్టు రద్దు విధానం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో పనికి తగ్గ వేతనం రాకపోవడంతో పాటు పని వేళలకు అదనంగా పరిశ్రమలు గొడ్డు చాకిరీ చేయించుకోవడం అన్యాయం అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా పరిశ్రమల యాజమాన్యాలకు లాభం చేకూర్చే విధంగా ఉందని, కానీ కార్మికులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావలసిన కనీస వేతనాలు రాకపోవడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ సుబ్బరామమ్మ కేంద్ర ప్రభుత్వం వైఖరిని తప్పుపట్టారు. లేబర్ కోర్టుకు వ్యతిరేకంగా ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడమే లక్ష్యంగా పలు పరిశ్రమల వద్ద ఉన్న కార్మికులను కలిసి కరపత్రాలను కూడా అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.




## సూపర్ సిక్స్ పథకాలు అద్భుతంగా అమలు..

### - వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చెన్న

**నందిగాం, జులై 5, మేజర్‌న్యూస్:** కవిటి అగ్రహారం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నా యుదు నందిగాం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన మంత్రిఅచ్చన్న కు ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారు.



అందుకే ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి...ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.నందిగాం మండలం , కవిటి అగ్రహారం పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టినసంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్ , , మండల పార్టీ కార్యదర్శి మల్ల.బాలకృష్ణ పోలాకి చంద్ర శేఖర్ కింగ్ ,గ్రామ పెద్దలు, , గ్రామ నాయకులు , సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా నిలబడదాం : తిలక్



**నందిగాం, జులై 5, మేజర్‌న్యూస్:** చంద్రబాబు బూటకపు హామీల వల్ల మోసపోయిన ప్రజలకు అండగా పోరాటం సాగించేందుకు ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి కార్యకర్త ముందడుగు వేయాలని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ కోరారు. నందిగాం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని తిలక్ మాట్లాడారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని చంద్రబాబు ఇచ్చిన బూటకపు హామీలను ప్రజలకు వివరించి వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈనెల 12వ తేదీన టెక్కలి లో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పార్టీ కేడర్ అంత తప్పకుండా భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పార్టీ కేడర్ సత్తా ఏంటో అధికార పార్టీ కి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమరి ఫల్గుణ రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, జిల్లా, నియోజకవర్గ పార్టీ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ అనుబంధం విభాగాల అధ్యక్షులు,మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజాన్ని సృష్టిద్దాం..

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 5, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విజన్ 2047 కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నరసన్నపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నియోజవర్గ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ క్రమంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బి.సి.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, డాక్టర్ మెండ పద్మావతి ,జామి వెంకట్రావు నియోజకవర్గ స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూలై 5, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసు కోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీకాకుళం మండల పరిధిలోని కిష్టప్పపేట, మామిడివలస, మునసబుపేట గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధినీ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు . తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగపురం సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు ఉపసర్పంచ్ కుంచాల ఆదినారాయణ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## సర్జరీ జరిగింది.. ప్రాణ భయం తప్పింది...!

### - మీడియా కథనాలకు స్పందించి 1,30,000 అందించారు.
### - అందరికీ ధన్యవాదాలు..
### - ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మార్పు విజయకుమార్



నరసన్నపేట, జూలై 5, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం దేశవానిపేట వద్ద శుక్రవారం జరిగిన సంఘటనలో తీవ్రగాయపడిన విద్యార్థి కె శ్యామ్ చరణ్ వైద్యులు శనివారం సర్జరీ నిర్వహించారు, విద్యార్థికి ప్రాణ భయం తప్పిందని ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ మార్పు విజయ్ కుమార్ తెలియజేశారు . సోషల్ మీడియా కథనాలు, పత్రికల కథనాల మేరకు బాధిత విద్యార్థిని ఆదుకునేందుకు స్పందించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో మనందరం కలిసి 1,30,000 సేకరించడం జరిగింది.మనం అందించిన ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచింది.లక్ష 30 వేల రూపాయలలో 60 వేల రూపాయలు శనివారం కిమ్స్ హాస్పిటల్ కి ఇవ్వడం జరిగింది.మిగిలిన డబ్బులు త్వరలో ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుంది.వారి బంధువులు స్నేహితులు స్కూలు పిల్లలు కొంత మొత్తాన్ని సేకరించడం జరిగింది దయచేసి గ్రూప్ సభ్యులు విరాళాలు ఆపవలసిందిగా విన్నపం అన్ని గ్రూపులలో సభ్యులు స్పందించిన విధానం అద్భుతం మరి ఎంతమందికో ఆదర్శం మీ స్పందనకు వందనాలు అంటూ కృతజ్ఞతలు తెలియజేసిన మార్పు విజయ్ కుమార్.

## సుపరిపాలనలో తొలి అడుగు

### - ప్రజల వద్దకు విజయనగరం ఎంపీ: కలిశెట్టి



**రణస్థలం, జులై 6, మేజర్‌న్యూస్:** "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు,క్లస్టర్, బూత్, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలుతో కలసి పాల్గొన్నారు.రణస్థలం పురప్రజలు ఎంపీకి సాధర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పాలన ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎచ్చెర్ల నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో -తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, రణస్థలం గ్రామ ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కోసం వివరించి, వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకొని, ఇచ్చిన మాట ప్రకారం రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు పరుస్తామని తెలియజేసారు.ఈ సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం రణస్థలం మండలంలో యూనిటీగా విజయవంతంగా తీసుకెళ్తున్నందుకు నాయకులకు,కార్యకర్తలుకు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు లంకా శ్యామ్ , టీడీపీ సీనియర్ నాయకులు పిషిణి జగన్నాదం నాయుడు ,ఉమ్మడి జిల్లాల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు ,ఎస్సి సెల్ కార్యదర్శి ముక్కు ఆదినారాయణ , టీడీపీ నాయకులు లంకా ప్రభాకర్ , కొవ్వాడ పోలీసు , దుంగా వెంకటరావు తదితర టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని అవతారంలో జగన్నాథ స్వామి



**విశాఖపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** మహోత్సవంలో భాగంగా టర్నర్ సత్రంలోని జగన్నాథ స్వామి వారు శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విమ్స్ అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

## – విశాఖ ఎంపీ శ్రీ భరత్



**ఆరిలోవ, జులై 5, మేజర్‌న్యూస్:** విమ్స్ ఆస్పత్రి అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని విశాఖ ఎంపీ శ్రీ భరత్ అన్నారు. ఈ మేరకు శనివారం విమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో దివిస్ లేబరేటరీ సహకారంతో సదరం సెంటర్, మూడు ఆర్వో ప్లాంట్ లో, తలసేమియా వార్డు, లిఫ్ట్ ను ఏర్పాటు చేసి ఎంపీ శ్రీ భరత్, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ... విస్తరణ పరంగా కేజీహెచ్ ఆసుపత్రి చాలా చిన్నదని, విమ్స్ ఆస్పత్రిని విస్తరణ చేసేందుకు వీలైనంత స్థలం అందుబాటులో ఉందని, విమ్స్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఆసుపత్రికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు మానవ వనరులను సమకూర్చడం జరుగుతుందన్నారు.

నగరంలోని దివ్యంగులకు సవరం పత్రాలు జారీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డిఆర్సి మీటింగ్ లో చర్చలు జరపడం జరిగిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించి విమ్స్ హాస్పిటల్ లో 30 స్టాట్లతో సదరు క్యాంపులో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

మొదటి విడతలో వారానికి ఒకరోజు మాత్రమే సదరం క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో వారానికి రెండు రోజుల క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విమ్స్ అభివృద్ధికి డైరెక్టర్ రాంబాబు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. భావితరాల మంచి కోసం కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో ఆసుపత్రిలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ కె రాంబాబు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, దివిస్ లేబరేటరీ జనరల్ మేనేజర్ కోటీశ్వరరావు, మేనేజర్ డి. సురేష్ కుమార్, 10వ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 13వ కార్పొరేటర్ కెల్లా సునీత తదితరులు పాల్గొన్నారు.

# వన్ టౌన్‌లో వైన్ షాప్ ఏర్పాటుపై రగడ



**విశాఖపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** విశాఖ పాత నగరం కురుపాం మార్కెట్ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును స్థానికులు అడ్డుకున్నారు. శనివారం వైన్ షాప్ నిర్వాహకులు దుకాణాన్ని ఓపెన్ చేశారు. విషయం తెలియడంతో స్థానిక రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు తరలివచ్చి దుకాణం ఏర్పాట్లు ను అడ్డుకున్నారు. 38వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికారత బిసి కమిటీ కన్వీనర్ గోడి నరసింహ చారి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, దుకాణం ముందు కూర్చొని ధర్నాకు దిగారు. వైన్ షాప్ ను తొలగించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 38వ వార్డ్ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహచారి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కురుపాం మార్కెట్ ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎదురుగా గుడి, దర్గా ఉన్నప్పటికీ నిబంధన లకు విరుద్ధంగా వైన్ షాపును ఏ విధంగా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో చుట్టుపక్కల సుమారు కిలోమీటర్ పరిధిలో ఐదు బార్లు రెండు వైన్ షాపులు ఉన్నాయన్నారు. ఇంకా మద్యం దుకాణాలు ఈప్రాంతంలో ఏర్పాటు చేస్తే పాత నగరం కాస్త మద్యం దుకాణాల జోన్ గా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో స్వర్ణకారులు తోపాటు వివిధ చేతులతో జీవన సాగిస్తున్నారని, నిత్యం ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం కారణంగా మద్యం బాబులతో ఇబ్బందులు తలెత్తుతాయి అన్నారు. నిత్యం ఈ రహదారిలో బంగారం కొనుగోలు చేయడానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వస్తుంటారని, ఆలయాలకు దర్గాకు వచ్చే భక్తులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, కళాశాలకు స్కూలుకు వెళ్లే విద్యార్థులు మందుబాబులు కారణంగా ఇబ్బందులు పడతారన్నారు. అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో వైన్ షాపును ఏర్పాటు చేసే ఆలోచనలను విరమించుకోవాలన్నారు. వైన్ షాప్ మూసినంతవరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయనున్నట్టు తెలిపారు. అయితే పెద్ద ఎత్తున ప్రజలు చేరుకోవడంతో వన్ టౌన్ సిఐ జీడి బాబు ఆందోళనకారులతో అటు వైన్ షాప్ నిర్వాహకులతో మాట్లాడి తాత్కాలికంగా దుకాణాన్ని ముగించారు. అనంతరం వైన్ షాప్ తొలగించాలంటూ సీఐ జీడి బాబుకు స్థానిక నాయకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అనుపజ అరుణ్, మంచిపల్లి సత్యనారాయణ ముస్లిమ్ నాయకులు ఖాన్, షరీఫ్ ఎస్ కే రఫీ, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



**పెదగంట్యాడ, జులై 5, మేజర్‌న్యూస్:** ప్రతిసారి ఓ మోస్తరు వర్షాలకు కూడా సీకువానిపాలెం లోని కొన్ని వీధులు ముంపుకు గురికావడం జరుగుతుంది. ఈ సమస్య 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారి దృష్టికి వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మన స్తానిక శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపి అద్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస రావు గారి సహకారముతో సుమారు 50 లక్షల బడ్జెట్ కేటాయించేలా చేసి ఈ రోజు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఉన్న డ్రైన్లను విస్తరించి నీరు ఫ్రీగా ప్రవహించేలా ఒక పెద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఎన్నాళ్లనుండో ఇబ్బంది పడుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించిన కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారికి ఆమెకు చేదోడు వాదోడుగా ఉన్న గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాస రావు గారికి ఈ సందర్భములో ఆ ప్రాంతవాసులు తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ చేశారు. ఇలాంటి నాయకురాలు ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# కేజీహెచ్ ఏ ఓ గా సత్యన్నారాయణ బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** కింగ్ జార్జ్ హాస్పిటల్ పరిపాలన అధికారిగా గారా సత్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు హాస్పిటల్ ఆఫీస్ సూపరింటెండెంట్ (మేనేజర్ )గా సేవలాందించిన సత్య నారాయణ కు గ్రూప్ 1 అధికారిగా పదోన్నతి కల్పించి పరిపాలన అధికారిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. సుధీర్ఘ కాలం పాటు వైద్య ఆరోగ్య శాఖలో విశేష సేవలందించారు. దాదాపు 4 దశాబ్దాల సుధీర్ఘ సర్వీసులో వైద్య అధికారుల నుంచి ఒక్క మెమో కూడా అందుకోకుండా అసాధారణ మైన విధులు నిర్వర్తించడం సత్య నారాయణ కే సాధ్యమని ఆ శాఖ లోని పలువురు వైద్య అధికారులు కొనియాడారు. కేజీహెచ్ లో కూడా మెడికల్ రికార్డ్స్ అధికారిగా, అకౌంటెంట్ గా, మేనేజర్ గా సేవలు అందించిన అధికారిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా కేజీహెచ్ డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్ బి వి రమణ, అసిస్టెంట్ డైరెక్టర్ లు సుమతి, లోకనాథం, అకౌంటెంట్ ఆచారి, చీఫ్ డైటిషియన్ రమణ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ లు జయ ప్రకాష్, శ్రీనివాస్, అన్ని రకాల మినిస్టేరియల్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాంగోపాల్ నాయుడు



**విశాఖపట్నం, జులై 5, మేజర్‌న్యూస్:** దేశ సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వద్ద ఉగ్రవాదులతో అసమాన పోరాటం చేసి 2024లో కీర్తిచక్రకు ఎంపికైన మేజర్ రాంగోపాల్ నాయుడు శనివారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. దేశ రక్షణలో అత్యంత ధైర్య సాహసాలతో, విశిష్ట సేవలందిస్తున్న మేజర్ రాంగోపాల్ నాయుడికి ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,




**విజయనగరం క్రైమ్, జూలై 05, మేజర్ న్యూస్:** జిల్లా పోలీసుశాఖలో క్రియాశీలకమైన స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది తో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జూలై 5న జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశమై, వారు క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – శాంతిభద్రతల పరిరక్షణలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుల పనితీరు చాలా క్రియాశీలకమన్నారు. కావున, ఎస్బి సిబ్బంది క్షేత్ర స్థాయిలో ముందస్తు సమాచారంను సేకరించేందుకు సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, రాజకీయ వివాదాలు, కక్షలు, భూతగాదాలు, గ్రూపుల గురించి సమాచారం ముందస్తుగా సేకరించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిని ముందుగా గుర్తించి, సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలన్నారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. సాంకేతికతను వినియోగించుకొని ప్రతీ అంశం పట్ల విషయ పరిజ్ఞానంను మెరుగుపర్చు కొనేందుకు స్పెషల్ బ్రాంచ్ పోలీసు సిబ్బంది కృషి చెయ్యాలన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం పని చేయాలని ఎస్బీ సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐ సత్యన్నారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ బాలికలకు ఉచిత సైకిళ్లు పంపిణీకి సిద్ధం



**బాడంగి, జూలై 5, మేజర్ న్యూస్:** బాలికా విద్యాభివృద్ధి దిశగా మరో సానుకూల అడుగు వేస్తూ, వి.కె. యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ మరియు క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలోని అనాధ బాలికలకు ఉచిత సైకిళ్ళ అందజేయనున్నాయి.ఈ కార్యక్రమాన్ని బాడంగి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న, తల్లిదండ్రుల్ని కోల్పోయిన, దూరప్రాంతాల నుండి పాఠశాలకు వెళ్లే బాలికలను ఈ పథకానికి ఎంపిక చేశారు. ఈసారి వచ్చిన మొత్తం 600 దరఖాస్తుల్లో మెరిట్ ఆధారంగా 150 మంది విద్యార్థినులను ఎంపిక చేసి, సుమారు రూ. 8 లక్షల విలువైన సైకిళ్లు అందించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు దత్తి సత్యనారాయణ మరియు ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు శనివారం ఓ సందర్భంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇది విద్యార్థినుల విద్యార్హతను గుర్తించే గొప్ప చర్యగా పేర్కొన్నారు.గతంలో కూడా వి.కె. ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు సుమారు 30 లక్షల విలువైన సైకిళ్లు, 50 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. సమాజంలో చదువు కోసం పోరాడుతున్న అనాధ బాలికలకు ఇది ఒక వెలకట్టలేని బహుమతి అవుతుందని వారు అభిప్రాయపడ్డారు

## అర్ధరాత్రి ఆకస్మికంగా పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం జూలై 5, మేజర్ న్యూస్:** నగరంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఆయన రామ టాకీస్, సౌత్ జైల్ రోడ్డు, సిరిపురం, పాండురంగాపురం, హార్బర్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను, 15వ ప్యాకేజీ రాత్రి పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించరాదని ప్రజారోగ్య అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. పోర్టు రోడ్డు పాండురంగాపురంల తదితర ప్రాంతాలలో పారిశుద్ధ కార్మికుల ఏ ఏ ప్రదేశాలలో ఎంతమంది కార్మికులు విధులను నిర్వహిస్తున్నారో వారి విధి విధానాలను పరిశీలించారు. సౌత్ జైల్ రోడ్డు మార్గంలో 15వ ప్యాకేజీ రాత్రి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ నిత్యం రోడ్లపై, ఫుట్పాతలపై వ్యర్థాలు లేకుండా పరిశుభ్రపరిచి నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని వారికి సూచించారు. నగరంలో ప్రతి రోడ్డులో వ్యర్థాలు లేకుండా శుభ్ర పరిచి వెనువెంటనే వాటిని డంపింగ్ యార్డ్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు.

## మహిళలను ప్రోత్సహించేలా కూటమి చేయూత

### వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్




**విశాఖపట్నం, జూలై 5, మేజర్న్యూస్ :** మహిళలను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం కూడా చేయూతనిస్తుందని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. శనివారం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో బిందు సొసైటీ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే మై వెబ్ ఎక్స్పో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ప్రదర్శనలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉమెన్ ఇంట్రెపరెన్యూర్స్ ను మరింత ఎక్కువగా ప్రోత్సహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మహిళలు తమ కాళ్ళ మీద నిలబడాలనే ఉద్దేశంతో ఇలాంటి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్లాస్టిక్ రహిత బట్టలు, ఫుడ్ స్టాల్స్, ఇలా రకరకాలు స్టాల్స్ ఏర్పాటు ద్వారా తమ వ్యాపారాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. మహిళలు వ్యాపార రంగంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఉన్నందున భవిష్యత్లో రాజకీయాల్లోకి మహిళలు రావాలని పిలుపు నిచ్చారు. ఇలాంటి ఎక్స్పోల నిర్వహణ ద్వారా మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటారని, అలాగే మరో పది మంది కి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ లో 60 పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

## సోమవారం జోన్-2లో తాగునీటికి అంతరాయం



**విశాఖపట్నం జూలై 5, మేజర్ న్యూస్:** జి.వి.యం.సి టి.ఎస్.ఆర్ నుండి కొమ్మాది పంపింగ్ మెయిన్ లైన్ హెల్త్ సిటీ దగ్గర కేర్ హాస్పిటల్ వద్ద మెయిన్ లైన్ 300 వాల్వ్, 200 వాల్వ్ యొక్క చెక్ నట్స్ లీకేజీ కారణంగా వాటి యొక్క మరమ్మతుల చేయు నిమిత్తం జులై 7 సోమవారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-2 పరిధిలో 10వ వార్డ్ లోని వెటర్నరీ కాలనీ, రాజీవ్ నగర్, ఇందిరాగాంధీ నగర్, ఆదర్శ్ నగర్, సుందర్ నగర్, వివేకానంద నగర్, నాగేశ్వరరావు పేట, రామాలయం వీధి, రవీందర్ నగర్, ఎస్ఐజి నగర్, బిఎస్ఆర్ నగర్. 11వ వార్డు కైలాస్ నగర్, డ్రైవర్స్ కాలనీ, శివాలయం వీధి, టీ ఎస్ సి పాయింట్, శ్రీరామ్నగర్, గాంధీ నగర్, బాలాజీ నగర్, ముస్తఫా కాలని, వికలాంగుల కాలనీ, అన్నా నగర్, తోట గరువు, సుందరయ్య నగర్, పాత ఆరిలోవ, పార్వతి నగర్. 12వ వార్డులో లీలా సుందర్ నగర్, హిందీ కాలేజీ రోడ్, నెహ్రూ నగర్, గణబాబు నగర్, పెద్దగదిలి శివాలయం వీధి, పెద్ద గదిలి పోస్ట్ ఆఫీస్ వీధి, పెద్దగదిలి రామాలయం వీధి, పెద్దగదిలి అంబేద్కర్ కాలనీ, పెద్దగదిలి పోలమ్మ టెంపుల్, వినాయకుడి నగర్, సాలిపేట, చిన్న గదిలి, సంతపాలెం, రామలక్ష్మీపురం, నేతాజీ నగర్, న్యూ శాంతినగర్ సంబంధించిన మొత్తము ప్రాంతములకు నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరుచూ, అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిసరఫరా చేయబడుతుందని కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

## 9న దేశవ్యాప్త సమ్మెకు కార్మిల మద్దతు



**లక్కవరపుకోట, జూలై 5, మేజర్ న్యూస్:** మండలం లోని వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వామపక్షాలు జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఆయా మండల శాఖాధిపతులను కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్నీ అందజేయడంతో పాటు జులై 9న జరిగే సమ్మె కి మద్దతుగా తాము కూడా పాల్గొనున్నట్లు సమ్మె నోటీసు సిఐటియు నాయకులు గాడి అప్పారావు తరిని వెంకట వెంకటరమణల ఆధ్వర్యంలో లో అందజేశారు వీరిలో మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆశా వర్కర్లు పంచాయతీ వర్కర్లు తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల హక్కులను కాలరాసే విధంగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అమ్మకాలను ఆపాలని హెల్త్ కు జిడిపిలో 6% నిధులు కేటాయించాలని కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని బిసి ప్రభుత్వంతో పోరాడి తెచ్చుకున్న 42 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వాటిలో 29న రద్దు చేస్తూ కొత్తగా రూపొందించిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు పరచాలని డిమాండ్ తో చేస్తున్న సమ్మెకు అందరూ తెలపాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎంపీడీవో కి విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వ వైద్యులకు సమ్మె నోటీసు అందజేసిన నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు గొల్ల దేవి పంచాయతీ కార్మికుల నాయకులు మధ్యాహ్న భోజన నాయకులు పాల్గొన్నారు

## 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం



**కురుపాం, జూలై 5, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం ఆడహాక్ కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చైర్మన్ కోలా రంజిత్, కర్రి శ్రీను, చందాకా రామకృష్ణ, రామక్రిష్ణ, చంటి, సాయి,నగేష్, త్రినాథ, మురళి, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత



**పాలకొండ, జూలై4, మేజర్ న్యూస్ :** వీరఘట్టం నుండి ఒరిస్సా కు ఆక్ర మంగా తరలిస్తున్న బి య్యంను విజిలెన్స్ ఆధి కారులు పట్టుకున్నారు. వీరఘట్టం నుండి పాల కొండ మీదుగా ఆక్రమం గా తరలిస్తున్న బియ్యం ను శనివారం పట్టుకున్నారు.అజ్ఞాత వ్యక్తి సమాచారం మేరకు వీరఘట్టం నుంచి పాలకొండ మీదుగా ఒరిస్సాకు తరలిస్తుండగా పాలకొండ చెక్ పోస్ట్ దగ్గర చాకచక్యంతో విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. పిడిఎఫ్ బియ్యాన్ని సుమారుగా 2000 కేజీలు ఉంటాయని ప్రభుత్వ వ్యాల్యూ ప్రకారం 1,7,000 ఉంటాయని వ్యాను సిక్స్ ఏ గా కేసు నమోదు చేసి రెవెన్యూ వాళ్లకు అప్పజెప్పడం జరిగిందన్నారు.ఈ రైడ్ లో విజిలెన్స్ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం ఎస్సై రామారావు సిబ్బంది లక్ష్మీనారాయణ, కన్నబాబు, శ్రీను పాలకొండ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక సమావేశం




**కురుపాం, జూలై 5, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గ ప్రత్యేక అధికారి ,ఎస్ డి.సి భద్ర గిరి ధర్మారెడ్డి అధ్యక్షతన కురుపాం నియోజకవర్గ అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. శనివారం మద్యాహ్నం మండల పరిషత్ సమావే మందిరం లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ధర్మచంద్రా రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశంలో నియోజకవర్గంలో ఐదు మండలాల్లో వికసిత భారత్-స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమం అమలు, ఎదురౌతున్నసమస్యలు ,ఇంకా ఏఏ సేవలు అమలు చేస్తే మంచిది ,ప్రజలు అవసరాల ను తీర్చేందుకు ఎలాంటి సర్వే అవసరం ఎంపీడీవో లను అడిగి తెలుసుకున్నారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ గిరిజన ప్రాంతాల్లో పలు సమస్యలు సమావేశం ద్రుష్టి కి తీసుకుని వచ్చారు. ఈ వికసిత భారత్-స్వర్ణాంధ్ర-2047 నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక కమిటీ కీ స్థానిక ఎమ్మెల్యే చైర్మన్ గా నియోజకవర్గ ప్రత్యేక అధికారి కన్వీనర్ గా ,ఐదు మండలాల్లో ప్రత్యేక అధికారులు మెంబర్లగా ఉంటారని తెలిపారు. ఐసిడిఎస్ మన్యం జిల్లా పిడి డా:దుర్గా చక్రవర్తి ,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ఎ.మణిరాజ్ ,ఐదు మండలాల ఎంపీడీవో లు ,తహాశీల్దార్ లు ,ఈఓఆర్డీ వెంకటనాయుడు , వివిధ ఇంజనీరింగ్ శాఖ ల అధికారులు ,ఎంఈఒ లు ,పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు




### సీఆర్‌టీ నియామకాల్లో

# గిరిజనులకు అన్యాయం



**గుమ్మలక్ష్మీపురం, జూలై 5 (మేజర్ న్యూస్):** పార్వతీపురం ఐ టీ డి ఏ లో ఇప్పటి వరకు జరిగిన కాంట్రాక్టు రెసిడెంట్స్ టీచర్స్ (సీ ఆర్ టీ ) నియామకాల్లో ప్రతీ సారి గిరిజన అభ్యర్థులకు అన్యాయమే జరిగిందని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. 2016-17 విద్యా సంవత్సరం లో జి వో నెంబర్ 3 ప్రకారం గిరిజన యువతకు రావలసిన మాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీష్ పోస్టులు గిరిజనేతరులకు ఇచ్చి నేటికీ వారినే రెన్యువల్ చేస్తూ మెరిట్ లిస్ట్ లో సీనియర్ అని చూపిస్తూ గిరిజన సీ ఆర్ టీ లకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. అలాగే మరో 8 మంది సి ఆర్ టి లు ఏ నోటిఫికేషన్ ద్వారా నియమితులయ్యారో తెలియకుండానే మెరిట్ లిస్ట్ లో సీనియర్ అని చూపి గిరిజన సీ ఆర్ టీ లకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఇలా ప్రతీ సబ్జెక్టులో గిరిజన సీ ఆర్ టీ లను జూనియర్ గా చూపించి ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేస్తున్న పరిస్థితి పై శుక్రవారం రాత్రి ఐ టీ డి ఏ పి ఓ ను కలిసి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు శనివారం జరగాల్సిన కౌన్సిలింగ్ వాయిదా వేసి తప్పులు సరిదిద్ది గిరిజన సీ ఆర్ టీ లకు న్యాయం చేయాలని కోరినట్లు రంజిత్ కుమార్ వివరించారు. ఇదే విషయం ఇన్ ఛార్జ్ డి డి చంద్రబాబు, సూపరింటెండెంట్ దేశ్ లకు వివరించామని రంజిత్ కుమార్ అన్నారు. దీనికి స్పందించిన పి ఓ అసుతోష్ శ్రీ వాత్సవ కౌన్సిలింగ్ రెండు, మూడు రోజులు వాయిదా వేస్తామని, గిరిజన సీ ఆర్ టీ లకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు రంజిత్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్ల సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్ర శేఖర్, గిరిజన సీ ఆర్ టీ నాయకులు ఆరిక వెంకటరావు, పలువురు సీ ఆర్ టీ లు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ను నిర్వహించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 5 (మేజర్ న్యూస్):** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.శనివారం తన క్యాంప్ కార్యాలయం గుమ్మ లక్ష్మీ పురంలో ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను యమలీలకు అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీశ్వరి సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, నాయకులు వెంపటాపు భారతి, డి.వెంకటనాయుడు,పి వెంకట్నాయుడు, లంక గోపాలం, బి. తమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## పొగాకు త్రాగడం ప్రాణాంతకం



**పార్వతీపురం, జూలై4, మేజర్ న్యూస్ :** పొగాకు ఉత్పత్తుల వినియోగంతో కలిగే దుష్ప్రభాలపై అవగాహన పెంచి భవిష్యత్ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పేర్కొన్నారు.పొగాకు వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా చర్చివీది డివిఎం ఉన్నత పాఠశాలలో శు క్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు వల్ల అనారోగ్య సమస్యలను సూచించే పోస్టర్లను ప్రదర్శించి విద్యార్థులచే చదివించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ సామాజిక ప్రగతికి ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండాలని,విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు.పొగాకు ఉత్పత్తులైన సిగరెట్,బిడి,చుట్ట,ఖైనీ,గుట్కా విని యోగం ఆరోగ్యంపై తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తుందని ముఖ్యంగా ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్ మహమ్మారికి కారణ భూతమవుతుందని తెలియజేశారు.శరీరంలో ముఖ్యమైన అవయవాలను నాశనం చేస్తుందన్నారు.నోటి క్యాన్సర్,ఊపిరితితులు,రక్త క్యాన్సర్,మూత్రపిండాలు మరియు దీర్ఘకాలిక వ్యాధులైన పక్షవాతం,అందత్వం,చిగురవాపు,గుండె వ్యాధులు,ఆయాసం,సంతానోత్పత్తి తగ్గిపోవడం,ఎముకల బలహీనత ఇంకా అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు.వైద్య సిబ్బంది పలు శాఖల సమన్వయంతో జూలై 21 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం అందరిచే పొగాకు వ్యరతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.శ్రీధర్, ఎన్సీసిపి కౌన్సిలర్ కె.భవాని,డిప్యూట్ డెమోలు సన్యాసిరావు,యోగీశ్వరరెడ్డి,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, పిఈటి అశోక్ నాయుడు,వైద్య సిబ్బంది ఉమామహేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## లోక్ ఆదాలాత్‌లో 62 కేసులు రాజీ



**పాలకొండ, జూలై 4, మేజర్ న్యూస్ :** జాతీయ లోక్ ఆదాలాత్ లో ఇరువురి ఆంగీకారం తో 62 కేసులు రాజీ చేసినట్లు స్థానిక సివిల్ జడ్జి హారిప్రియ తెలిపారు. శనివారంస్థానిక సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో,మండల న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు హరిప్రియ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కోర్టు లో పెండింగ్ లో ఉన్న 62 కేసులు రాజీ మార్గం ద్వారా మరియు 342 కేసులు ఫైన్ కట్టడం ద్వారా పరిస్కరించబడ్డాయి...ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాలకొండ సివిల్ జడ్జి హరిప్రియ న్యాయవాదులకు, పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..ఇలాగే రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చెయ్యండి



**పాలకొండ, జూలై 4, మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ,జీవో నెంబర్ 21 ఉపసంహరించుకోవాలని, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని , జులై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని, కోరుతూ, పాలకొండ ఆటో డ్రైవర్స్ కార్మిక సంఘాలు (సిఐటియు) ఆధ్వర్యంలో సమావేశం కాదా రాము అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ ఫిట్నెస్ సర్టిఫికెట్స్ జారీ ప్రక్రియను ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆటో కార్మికులకు సమగ్ర చట్టం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో చనిపోయిన డ్రైవర్ కుటుంబాలకు 10 లక్షలు సహజ మరణానికి రెండు లక్షలు చెల్లించాలని, చదువుకుంటున్న పిల్లలకు స్కాలర్షిప్లు అందజేయాలని, 60 ఏళ్ళు దాటిన వారికి 5000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, డ్రైవింగ్ లైసెన్సు ఉన్న ప్రతి డ్రైవర్ కు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ,పెట్రోలు, డీజీలు, గ్యాస్ ధరలు తగ్గించాలని, నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని, ఆటోలు కొనుగోలుకు బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని, దేశంలో ఆటో కార్మికులు ఉపాధిని దెబ్బతీసే ఓలా,ఊబర్, ర్యాపిడో వంటి కార్పొరేట్ కంపెనీలకు అనుమతి రద్దు చేయాలని, ప్రభుత్వమే స్వతంత్ర యాప్ ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జులై 9 న జాతీయ సమ్మెకు, అఖిలభారత కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర ఫేడరేషన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా పాలకొండ ప్రాంతంలో కూడా పాల్గొని జయప్రదం చేయాలని ,ఆటో కార్మికులందరికీ పిలుపునిచ్చారు. బాసురు ఆటో స్టాండ్ నుండి నక్క సుదర్శన్ రావు ,సత్యం, రోహిత్. తంపటా పల్లి ఆటో స్టాండ్ కొయ్యానఅప్పలనాయుడు,చిన్నమంగళాపురం ఆటోస్టాండ్ ఎస్. రాంబాబు, వీరఘట్టం స్టాండ్ పక్కి ఈశ్వర్ రావు, పాలకొండ లోకల్ స్టాండ్ వి .రవి, పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ ఔట్ గేటు ఇన్ గేటు గల ఆటో స్టాండ్ ల నుండి ఆర్ .శేఖరు, కృష్ణ ,అప్పారావు, రాజు, దుర్గారావు ,పి. మహేష్, రాము, మన్మధరావు ,గౌరీ, ఆనంద్, నాగరాజు ,సింహాద్రి తదితర ఆటో స్టాండ్ నుంచి ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల కళ్ళల్లో ఆనందం



**గరుగుబిల్లి, జూలై 5, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో అరకు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) ఆధ్వర్యంలో ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనేపథ్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం అరుకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు అంబటి తవిటినాయుడు(రాంబాబు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుందన్నారు.అదేవిధంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని అంబటి తవిటినాయుడు పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఈమేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి మరియు సంక్షేమము రెండు కళు ్ళగా ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేయడం జరుగుతుం దన్నారు.ఈకార్యక్రమంలో కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు అంబటి రామకృష్ణ, ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీనువాసరావు, బూత్ కన్వీనర్ వెంకటేశ్వరబ్రహ్మ, దత్తి పరిసినాయుడు, జి శ్రీను ఏ రామినాయుడు, జనార్ధన్ తోపాటు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అరుణ్ కుమార్



**గరుగుబిల్లి, జూలై 5, మేజర్ న్యూస్:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ (ఐ ఐ ఎస్ ఈ) మరియు కామన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ టెస్ట్ (సి యు ఈ టి) ప్రవేశ పరీక్షల్లో మండల పరిధిలోని గొట్టివలస గ్రామానికి చెందిన బోను అరుణ్ కుమార్ చక్కని ప్రతిభ కన బరిచారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ మరి యు కామన్ యూనివర్సిటీ టెస్ట్ లో ప్రవేశాలకు సంబంధించి ఈఏడాది మే నెలలో రెండింటికి సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈనేపథ్యం లో ప్రవేశ పరీక్ష వ్రాసిన బోను అరుణ్ కుమార్ చక్కని ప్రతిభ కనబరచడం పట్ల పలువురు అభినందనలు తెలి యజేశారు.రెండు ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అరుణ్ కుమార్ ఇంటిగ్రేటెడ్ సైన్స్ ప్రోగ్రాంలో ఐదు సంవత్సరాలు పాటు విద్య నభ్య సించనున్నారు.దేశంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీలో పై రెండిం టిలో ప్రవేశాలు వచ్చాయని అరుణ్ కుమార్ వెల్లడించారు.విశాఖపట్నం ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్న అరుణ్ కుమార్ ఇండి యన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ మరియు కామన్ యూనివర్సల్ ఎంట్రన్ టెస్ట్ లో ప్రవేశాలు రావడం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.అదే విధంగా పైరెండు ప్రవేశ పరీక్షల్లో అరుణ్ కుమార్ చక్కని ప్రతిభ కనబరచడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే బేబినాయనను మర్యాదపూర్వకంగా కలిసిన రామభద్రపురం నూతన ఏఓ శివ



**బొబ్బిలి, జూలై 5, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా రామభద్రాపురం మండలానికి నూతనంగా వ్యవసాయ శాఖ ఏఓ గా ఎ. శివ భాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏఓ శనివారం బొబ్బిలి కోట లో ఎమ్మెల్యే బేబినాయన ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 10 మద్యం సీసాల పట్టివేత



**పూసపాటిరేగ, జూలై 5, మేజర్ న్యూస్:** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో పూసపాటిరాగ మండలంలో మద్యం గొలుసు దుకాణాలపై ఆ శాఖ అధికారి సిబ్బంది ఆకస్మిక దాడులను శనివారం నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో కోనాడలో నిర్వహించిన అనధికారిక మద్యం దుకాణంలో 10 మద్యం సీసాలు పట్టుబడడంతో వాటిని సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అనధికారిక మద్యాన్ని నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కోర్టు రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీఐ రవికుమార్ స్పష్టం చేశారు. ఎవరైనా అనాధికారిక మద్యం దుకాణాలను నిర్వహించినా, బహిరంగ ప్రదేశాల్లో సేవించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహిస్తే రహస్యంగా సమాచారం తమ శాఖకు అందించవచ్చునని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడుతుందని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ తెలిపారు.

## స్కూళ్ల బస్సులు, ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 5 (మేజర్ న్యూస్):** పార్వతిపురం మన్యం జిల్లాలో సంఖ్యకు మించి విద్యార్థులను ఆటోల్లో నింపి పాఠశాలలకు, కళాశాలకు తీసుకువెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురానాకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా స్కూల్స్ మరియు కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు.చాలా వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారని,దీని వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.గత ఏడాది మద్యం సేవించి విద్యార్థులు ఎక్కిన వాహనాలు నడపడం వలన,చాలా ప్రమాదాలు జరిగాయన్నారు.మద్యం సేవించి వాహనాల నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక డ్రైవులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు చరణ్, వికాస్ ,బుజ్జి,సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

**గుమ్మలక్ష్మీపురం, జూలై 5 (మేజర్ న్యూస్):** నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా పెంపుడు కుక్కలకు టీకాలను వేస్తున్నామని మండల పశువైద్యాధికారి పి. లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం పశు వైద్యశాల దగ్గర నిర్వహించడం జరుగుతుందనీ పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నీరోధిక టీకాలను వేస్తామని అన్నారు. కావున మీ యొక్క కుక్కలకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని పశు వైద్యులు లక్ష్మణ్ రావు తెలిపారు.

## సార్వత్రిక సమ్మెలో ప్రజలు పాల్గొనాలి



**గుమ్మలక్ష్మీ పురం, జూలై 5 (మేజర్ న్యూస్):** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో గల రావాడ కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు తో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చే నుండి కార్మికులు సాధించుకున్న 42 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా ఏర్పాటు చేసి పనిగంటలను 8 నుంచి 12 వరకు పెంచి కార్మికుల హక్కులను కాలరాస్తు కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాదని అన్నారు. ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు వారి హక్కుల కోసం కనీసం సమ్మె, ధర్నా, సంఘాలు పెట్టుకునే హక్కు కూడా కోల్పోతున్నారని అన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ చట్టాన్ని,1/70 చట్టాన్ని పూర్తిగా నీరుగారుస్తూ గిరిజన ప్రాంతంలో అటవీ హక్కులు చట్టాన్ని కూడా తుంగలో తొక్కి కార్పొరేటర్లకు అడవీని ధారధత్తం చేయడానికి చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంలో ముందుగా ఉందని,వ్యవసాయ చట్టాలు ను తీసుకు వచ్చి వ్యవసాయాన్ని, రైతులను కార్పొరేట్ లు కు అప్పుచెప్పడానికి చూస్తున్నారని అన్నారు. కావున కార్మికుల హక్కుల, రైతు వ్యవసాయ కార్మిక ల, గిరిజనల హక్కులు సాధన కోసం జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మన్యం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అలాగే కార్మికులు, కర్షకులు అన్ని రకాల వర్గాల ప్రజలు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఆశించిన ఫలితాల సాధనలో వైఫల్యంపై అసహనం

### వాడివేడిగా సాగిన భోగాపురం మండల సర్వసభ్య సమావేశం



**పూసపాటిరేగ (భోగాపురం), జూలై 5, మేజర్ న్యూస్:** భోగాపురం మండలంలో గత విద్యా సంవత్సరం కు సంబంధించిన పదో తరగతి ఫలితాల్లో ఆశించిన ఫలితాలు రాక వెనుకబాటుకు గురు తాగడం విద్యాశాఖ వైఫల్యమైనని ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. భోగాపురం మండల సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి అధ్యక్షతన మండల సమావేశం మందిరంలో సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ముందుగా సమావేశంలో విద్యాశాఖ నిర్వహించిన సమీక్షలో ఎంపీపీ అనూష రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఫలితాలు ఆశాజనకంగా లేవంటూ విద్యాశాఖ పై అసంతృప్తి వ్యక్తం చేశారు ఫలితాల వెనుకబాటుతనంకు లోపాలపై సరి చేసుకోవాలని ఈ విద్యా సంవత్సరంలోనైనా ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలంటూ మండల విద్యాశాఖ అధికారి రవణమూర్తి కు ఎంపీపీ సూచించారు. తల్లికి వందనం పథకం పై మండల విద్యాశాఖ విద్యార్థుల హాజరుకు, 11కు అర్హులైన వారికి లెక్కలు పొంతన లేకపోవడంపై ఎమ్మెల్యే లోకం నాగమాధవి విద్యాశాఖ తీరును తప్పు పట్టారు. సరైన సమాచారం లేకుండా వస్తే సభ్యులకు ఏం సమాధానం చెబుతారు అంటూ ఎమ్మెల్యే విద్యాశాఖ తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వివరాలను సేకరించి తక్షణం సమర్పించాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రమణమూర్తిని ఎమ్మెల్యే ఆదేశించారు. బైరెడ్డి పాలెం లో ఎయిర్పోర్టు పనులు కారణంగా 42 మంది విద్యార్థులు ఉండే ప్రభుత్వ పాఠశాలను తొలగించారని, వాటి స్థానంలో పాఠశాలను నిర్మించకపోవడం వల్ల ఆ పాఠశాల విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అంటూ సభ్యులు ప్రశ్నించారు. దీనితో ఎమ్మెల్యే మాధవి కల్పించుకొని ఎయిర్పోర్ట్ లో ఆస్థానం పోవడం వలన పరిహారం కూడా అందజేయడం జరిగిందని ఎందుకు కొత్త పాఠశాల భవనాన్ని నిర్మించలేదంటూ విద్యాశాఖ అధికారిని ప్రశ్నించారు. అక్కడ పాఠశాల భవనాన్ని నిర్మించకపోతే ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లిపోయే పరిస్థితి తలెత్తుతుందని ఎంపీపీ అనూష రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నప్పటికీ ఆ శాఖ ముఖ్య అధికారి రాకపోవడంతో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ అనూష రెడ్డి కూడా ఒకంత అసహనాన్ని వ్యక్తం చేశారు. పోలిపల్లిలో వైర్లు సరిగా లేకపోవడం వలన లో వోల్టేజ్ సమస్య తలెత్తుతుందని , ముక్కాంలో సముద్రం ఉప్పెనకు విద్యుత్ తీగలు తుప్పుపట్టాయని, పాత స్తంభాలు స్థానంలో కొత్త స్తంభాలు వేయాల్సి ఉన్నప్పటికీ ఆ శాఖ అధికారులు స్పందించడం లేదంటూ సభ్యులు ఆ శాఖ తీరును తప్పు పెట్టారు. దీనితో ఎమ్మెల్యే నాగ మాధవి కల్పించుకొని సమావేశం ఉంటుందని వారం రోజులు ముందు నుంచే సమావేశం కాపీలను అందించినప్పటికీ సమావేశానికి ముఖ్య అధికారి రాకుండా కింద సిబ్బందిని పంపించడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల సర్వ సభ్య సమావేశాల్లో వచ్చిన సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ మధ్యలో అధికారులు మారడం మరలా పాత సమస్యలే రిపీట్ కావడం పద్ధతి కాదని, ఇప్పుడు జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో సమస్యలను వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి పరిష్కారం కావాలని ఇది అధికారులు గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సమావేశంలో ఎమ్మెల్యే పలు శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కిషోర్ కుమార్, తాసిల్దార్ రవణమ్మ, వైస్ ఎంపీపీలు దంతులూరి సూర్యనారాయణ రాజు, నాగలక్ష్మి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మొహరం పండగ జరుపుకున్న ముస్లిం సోదరులు



**కురుపాం, జూలై 5, మేజర్ న్యూస్:** కురుపాం మండల కేంద్రంలోని మౌల ఆలి దర్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలు స్థానిక మత గురువు మొహమ్మద్ ఆలం నిర్వహిం చారు. హజ్రత్ హుస్సేన్ మరియు హసన్ కర్బల యుద్ధ మైదానం లో ప్రాణ త్యాగానికి ప్రతీకగా ఈ ముహరం పండగ జరుపుకుంటారు . ఈ సందర్భంగా మౌల ఆలి దర్గా వద్ద ఆకు పచ్చ మరియు ఎరుపు జెండాలు ధరిస్తారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



**విజయనగరం టౌన్, జూలై 5, మేజర్ న్యూస్:** ఏపీపీటీడీ ఎంప్లాయిస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం డిపో వద్ద రెండవ రోజు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి. రవి కాంత్. మాట్లాడుతూ 3వేల మంది ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన అంశాన్ని పరిశీలించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 12వ పీఆర్సీ కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆశీస్సులు కారుణ్య నియామకం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్ స్కీం అమలు చేసేలోపు కొత్త బస్సులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఆప్కాస్ చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేర భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఎన్ స్వామి, డిపో కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి టీవీ రమణ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆర్థిక పురోగతి పై సమీక్ష సమావేశం



**బొబ్బిలి జూలై 05: మేజర్ న్యూస్:** పురపాలక సంఘ ఆర్థిక పురోగతిలో భాగంగా తీసుకోవలసిన చర్యలపై రెవెన్యూ విభాగపు అధికారులు మరియు అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలుతో శనివారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘ ఆర్థిక పురోగతిలో భాగంగా పట్టణ పరిధిలో ఉన్న అండర్ అసెస్మెంట్ మరియు అన్ అసెస్మెంట్లను గుర్తించి వెంటనే పన్నులు విధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.మరియు అన్ని వార్డు సచివాలయాలకు సంబంధించి డిమాండ్ నోటీసు లను బట్వాడా చేయవల్సింది గా వార్డు అడ్మిన్ సెక్రటరీ వారికి ఆదేశించారు. జిఐఎస్ అసెస్మెంట్ లకు సంబంధించి అన్ని అసెస్మెంట్ లను గుర్తించి తగు చర్యలను తీసుకోవాల్సింది గా ఆదేశించారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



**బాడంగి, జూలై 5, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎరుకులపాకల గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం శనివారం టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం గత ఏడాదిలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడంలో ముందంజలో నిలిచింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేయడం జరుగుతుంది అభివృద్ధి సంక్షేమం ప్రజల వద్దకే అందించడం కోసం మన ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది" అని తెలుపుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వం ప్రజల కోసం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి శాశ్వత మార్గాలు అన్వేషించేందుకు ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ స్థానిక నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## పేద కుటుంబాలకు రోటరీ చేయూత నివ్వాలి: రాజు



**బొబ్బిలి, జూలై 05: మేజర్ న్యూస్:** పేదలకు నిస్సహాయుల కు పోషణ కష్టమైన కుటుంబాలకు, అనారోగ్య పీడితులకు రోటరీ సభ్యులు చేయూత నందించేలా ముందుకు రావాలని రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు జె సి రాజు సభ్యులకు సూచించారు. శనివారం స్థానిక రోటరీ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీ హరి అధ్యక్షతన క్లబ్ అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోజె సి రాజు మాట్లాడుతూ రోటరీ క్లబ్ తరుపున పేద కుటుంబాలను గుర్తించి వారి జీవన స్థాయి పెంపొందించేలా వారి తక్షణ నిత్యావసరాలు సమకూర్చేలా రోటరీ సభ్యులు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తద్వారా రోటరీ సంస్థకు సమాజం లో గుర్తింపును తీసుకొని రావాలన్నారు. పేదలకు సాయం అందించటం ప్రతి రోటరీ సభ్యులు బాధ్యతగా భావించాలన్నారు తక్షణ పూర్వఅధ్యక్షులు శ్రీనివాసన్ మాట్లాడుతూ గడచిన రోటరీ సంవత్సరంలో షుమారు11 లక్షల 22 వేల రూపాయల వ్యయంతో 38 సామాజిక ప్రాజెక్టులను,ఆరోగ్య శిబిరాలు,జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.తక్షణ పూర్వ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోటరీ ద్వారా కొన్ని కుటుంబాలకు పోషణకు,వైద్యానికి ఆర్థిక చేయూతను అందించామన్నారు. 2025- 26 రోటరీ సంవత్సరాన్ని యునైట్ ఫర్ గుడ్ అనే సందేశంతో సేవాకార్యక్రమాలు నిర్వహిద్దామని క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, కార్యదర్శి శివ కాంత్ అన్నారు. సమావేశంలో వివిధ విభాగాల చైర్మెన్, సభ్యులు, పాల్గొన్నారు.

## ఆగస్టు 22న జేసిఐ జోన్-4 ఆధ్వర్యంలో ప్రతిభకు పట్టాభిషేకం




**విజయనగరం టౌన్, జూలై 05, మేజర్ న్యూస్:** జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ద్వారా జెసిఐ స్కాలర్షిప్ అండ్ ఆప్టిట్యూడ్ టాలెంట్ టెస్ట్ జోన్ ఫోర్ ఇచ్ఛాపురం నుంచి కాకినాడ వరకి ఆగస్టు 22న కండక్ట్ చేయడం జరుగుతుందని జోన్-4 జెసి సెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 6,7,8 తరగతిలో లెవెల్ వన్ 9,10 తరగతి లెవల్ టు ఇంటర్మీడియట్ ఫస్టియర్ సెకండియర్ (ప్లస్ వన్ ప్లస్ టు) లెవల్-3 గా కండక్ట్ చేయడం జరుగుతుంది. ప్రతి లెవెల్ లో కూడాను మొదటి బహుమతి గెలుచుకున్న వాళ్ళకి ఒక లక్ష వెయ్యి రూపాయలు రూ. 100100/- ఇవ్వడం జరుగుతుంది అలాగే రన్నరపుగా సెకండ్ వచ్చిన వాళ్ళకి 51000/- బహుమతి ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా జోన్ లెవెల్ లో ఫస్ట్ వచ్చిన వాళ్ళకి మెడల్స్ తో సత్కరించడం జరుగుతుంది. అలాగే ఏదైనా ఒక స్కూలు లేదా కాలేజ్ నుంచి 100 కంటే ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకొని పార్టిసిపేట్ చేస్తే ఆ స్కూలు కాలేజీ లెవెల్ లో కూడా టాప్ త్రీ ని ఐడెంటిఫై చేసి వాళ్లకి రివార్డులు ఇవ్వడం జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు. ఇటువంటి టాలెంట్ టెస్ట్ల విద్యార్థులు పాల్గొని వాళ్ళ యొక్క ప్రతిభను నిరూపించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆత్మస్థైర్యం పెరిగి మరిన్ని బహుమతులు గెలుచుకోవడంతోపాటు మరిన్ని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునే అవకాశం ఉంటుందని జోన్-4 అధ్యక్షులు సంతోష్ కుమార్ తెలిపారు. అంతేకాకుండా స్కూలు కాలేజీ యాజమాన్యం ఎవరైతే విద్యార్థులు ప్రోత్సహించి ఇట్లాంటి టాలెంట్ టెస్ట్ లో పార్టిసిపేట్ చేస్తారో వాళ్ళకి జెసి తరఫునుంచి మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ఇస్తామని %జీజ×% జాతీయ అధ్యక్షులు అంకుర్ జుంజున్ వాళ్ తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ కి ఎగ్జామ్ అప్లై చేయడానికి ఈనెల 20వ తారీకు ఆఖరి తేదీ అని జూనియర్ జెసి డైరెక్టర్ కార్తీక్ ఈ ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి కాకినాడ వరకి జోన్-4 లో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని జోన్-4 మెంటర్ కెవి రావు తెలిపారు. మరిన్ని వివరాలకు జెసి సెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వరావు ని 8985645952 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించండి

## తుఫాన్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తం



**గరుగుబిల్లి, జులై ,5, మేజర్ న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్ కారణంగా గ్రామాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో శనివారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. మండల పరిధి లోని ఆయా గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాల్లో పూర్తిస్థాయిలో త్రాగునీరును నిల్వ ఉంచేలా గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియ జేయడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం నిర్వ హణపై %ఖ%పంచాయతీ కార్యద ర్శులకు సూచనలు సలహాలను అందజేశామన్నారు. తుఫాన్ పై అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో దండోరా వేయించడం జరిగింద న్నారు. అదేవిధంగా అత్యవస రమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని తెలియ జేయడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. గ్రామపంచా యతీ కార్యదర్శులు, మరియు గ్రామ రెవెన్యూ అధికారులు అప్ర మత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## అంగన్వాడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**దత్తిరాజేరు, జూలై 05, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని సూపర్వైజర్ శకుంతల అన్నారు. మండలంలో పెదనాపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం 'ప్రీ స్కూల్ డే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించడం ద్వారా పిల్లలు పెరుగుదల, మానసిక, విద్యాబివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఆటలతో కూడిన విద్య చేపట్టడంతో శారీరకంగా చురుకుగా ఉండడానికి ప్రీస్కూల్ ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీస్ స్వాతి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## నేడు తోటపల్లి ప్రాజెక్టు కుడి ద్వారా సాగునీరు విడుదల



### సాగునీరు విడుదల చేయనున్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

### హాజరుకానున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, తదితరులు

**గరుగుబిల్లి , జూలై 5, మేజర్ న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వారా ఈఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ%శీ% మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మిడి సంధ్యారాణి ఆదివారం సాగునీరును విడుదల చేయను న్నారు. ఈమేరకు సాగునీరు విడుదలకు సంబంధించి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ సాగునీటి విడుదల కార్యక్రమానికి కురుపాం నియోజక వర్గ%శీ% శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అధ్యక్షత వహించనున్నారు. అదే విధంగా కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీరు విడుదల కార్యక్రమానికి పార్వతీపురం నియోజకవర్గం శాసన సభ్యులు బోనెల విజయచంద్ర , బొబ్బిలి నియోజకవర్గం శాసన సభ్యులు ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తదితర ప్రజా ప్రతి నిధులు హాజరు కానున్నారు. సాగు నీరు విడుదల కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, తోటపల్లి, పెద్దగెడ్డ, తారకరామ నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల పర్యవేక్షక ఇంజనీర్ కె వి ఎన్ స్వర్ణకుమార్, తదితరులు హాజరు కానున్నారని తోటపల్లి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ మన్మధరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తంగుడు రఘునాథ నాయుడు తెలిపారు

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన ఎంపీడీవో



**సీతానగరం జూలై 5 (మేజర్ న్యూస్):** మండలంలోని పణుకు పేట గ్రామపంచా యతీలో ఇంటింటి చెత్త సేకరణ ఎంపీడీవో ఎంఎస్ఎల్ఎన్ ప్రసాద్ గురువారం నాడు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్ట బుట్ట ద్వారా సప్త సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చసి ఎరువులు తయారుచేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నరు మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి కేకే కుమార్ వర్మ గ్రామ సర్పంచ్ బంకురు పద్మావతి పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు

## హిస్టరెక్టమి ఆపరేషన్ జరిపి రెండు కేజీలు కణితిని తొలగించిన సీతంపేట వైద్య బృందం



**సీతంపేట జులై 5 మేజర్ న్యూస్:** వైద్య సేవలు ఎక్కడ బాగుంటాయి. మెరుగైన సేవలు అందుతాయో లేదో నని ఆరా తీయడం పల్లెల్లో చర్చింటుకుంటారు. అలా సీతంపేట ఏరియా ఆసుపత్రి సేవలు ఇంతవరకు సీతంపేట, భామిని కొత్తూరు, హిరమండలం, పాలకొండ తదితర మండలాలుకు పరిమితం అయ్యేది. ఐయితే అటు పార్వతీపురం, ఇటు రాజాం ప్రాంతాలుకు వెళ్లి వైద్యం చేసుకొనే వారు. విజయనగరం జిల్లా, వంగర మండలం, పెద రాజులు గుమ్మడ గ్రామానికి చెందిన పి అమ్మడమ్మకు హిస్టరెక్టమి ఆపరేషన్ చేసి రెండు కే జి లు కణితి కడుపు లోనించి తొలగించి సీతంపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు ఇటు ఆసుపత్రి కి, అటు ఐటిడిఏ కు, మన్యం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారు అనడం లో ఎంత మాత్రం అతి శయోక్తి కాదు. ఏరియా ఆసుపత్రి సూపర్ రెండెంట్ బి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో శనివారం గయనాకాలజస్ట్ ఏ ఉష,, జనరల్ సర్జన్ ఏ అయ%శీ%జీకృష్ణ, ఎనస్తీషియా గోయిల్ రత్న ఆధ్వర్యంలో హిస్టరెక్టమి ఆపరేషన్ జరిపి అరుదయన రికార్డు సాధించారు. ఈ విషయం కాస్త సీతంపేట పరిసర ప్రాంతాలకు తెలియడం తో వైద్యులను అభినందిస్తున్నారు.

## వైకాపా విస్తృత స్థాయి సమావేశంకు తరలి వెళ్లిన నాయకులు



**గరుగుబిల్లి, జూలై 5, మేజర్ న్యూస్:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పార్వతీ పురంలో నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమా వేశంకు మండలం నుంచి నాయ కులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈమేరకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మరియు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో పార్వతీ పురం మన్యం జిల్లా కేంద్రంలో జరి గిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు తరలి వెళ్లడం జరిగింది. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా వైఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు మండలంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు,తెర్లి ఎల్లమునాయుడు,అక్కేన వెంకట నాయుడు,ఆవాల కన్నయ్య, బొత్స అప్పలనాయుడు, అల్లు సూర్యనా రాయణ, అల్లు సింహాచలంనాయు డు, మిరియాల సింహాచలం,అక్కేన పాపినాయుడు, బొత్స గౌరునాయు డు, కేతిరెడ్డి శ్రీనివాసరావు, మర్రాపు శ్రీనివాసరావు, అంబటి గౌరునాయు డు,గుంట్రెడ్డి చంద్రశేఖరరావు,అశోక్ బ్రహ్మ, బంకురు అప్పలనాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు.

## మెరిట్ గిరిట్ జాంతా నహీ ! అంతా నా ఇష్టం..!




- ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్! మండి పడుతున్న ప్రజా ప్రతినిధులు.!
- ఆరోపణలతో అట్టుడుకుతున్న ఆదర్శ పాఠశాల.!
- ప్రిన్సిపాల్ కు కొమ్ము కాస్తున్న జిల్లా విద్యాశాఖాధికారులు.!
- తప్పులు ను ఖండించడం చేత గాక విలేకరి పై పిర్యాదు.!

**మెరకముడిదాం జూలై 5 మేజర్ న్యూస్:** ఆ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ వివాదాలకు పుట్టినిల్లు. సీట్లు భర్తీలో తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. వార్తలను ఖండించడం చేత కాక “ పేపరు కాని పేపరు లో తనకు తానే పొగిడించుకొని తప్పుడుగా పెయిడ్ వార్తలును రాయించు కుంటున్నారు. ప్రిన్సిపాల్ రాయించుకొన్న వార్తలు అన్నీ పెయిడ్ వార్తలు కాదని ఖండించగలరా! అని పాఠకులు ప్రశ్నిస్తున్నారు. పత్రికలు సమాజంలో కుళ్ళును తెలియ జేసేందుకే ఉన్నాయి కానీ తప్పును ప్రోత్స హించేందుకు కాదు. ఆ విషయం గౌరవ ప్రిన్సిపాల్ గ్రహిస్తే మంచిది. తప్పులను ఖండించడం చేతకాక గాంభీర్యం ప్రదర్శిస్తుండడం పై పాఠకులు నవ్వి పోతున్నారు. సీట్లు భర్తీ విషయంలో ఆమె చేసిన తప్పులుతో రోజు కొక వివాదం ఆధారాలతో సహా బయటికి వస్తుంది.” సీట్లు భర్తీ లో మెరిట్ తో పనిలేదు”. “రూల్ ఆఫ్ రిజర్వేషన్ అసలే లేదు.” అంతా నా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్నారని కుప్పలు తెప్పలుగా బహిరంగ ఫిర్యాదులు వస్తున్నాయి. తప్పులను ఖండించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రిన్సిపాల్ పై తాజాగా మరో వివాదం బయటికి వచ్చింది. సాక్షాతూ “స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలను” కూడా ప్రిన్సిపాల్ బేఖాతరు చేశారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ విషయాన్ని కొందరు ప్రజాప్రతినిధులు ధ్రువీకరించారు. “ ఎవరైతే నాకేంటి అంతా నా ఇష్టం ! ఐ డోంట్ కేర్ అన్నట్లు వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ తీరుపై ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ పై జిల్లా విద్యాశాఖ అధికారి వారికి నియోజక వర్గం స్థాయి నుంచి మూడు రోజుల కిందట ఫిర్యాదులు వెళ్లాయి. తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అందులో కోరడం జరిగింది. అయినా ఏ శక్తి ఆ ప్రిన్సిపాల్ ను కాపాడుతుందో తెలియదు కానీ ఆ ఫిర్యాదులు ఒట్టి నీటి మూటలు గానే మిగిలి పోయాయి. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి కనీసం స్పందించలేదు. పైగా బాధితులకు కొమ్ము కాస్తున్నట్లు అధికారులు వ్యవహరించడంపై బాదిత తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తను చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వార్తలను ఖండించడం చేతకాక వాస్తవాలు రాసిన “మేజర్ న్యూస్ విలేఖరి “ పై కంప్లైంట్ చేసారు. వార్తలను ఖండించలేనని పరోక్షంగా తానే తప్పుకు ఒప్పుకుంటున్నారు. తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సమాచార హక్కు చట్టం కింద కొందరు అప్లై చేస్తే ఎక్కడ తప్పులు బయటకు వస్తాయోనని దానిని ప్రిన్సిపాల్ తిరస్కరించి నట్లు బోగట్టా! దీంతో ఒక నెల రోజుల టైమ్ తరువాత అప్పీలు కు పిర్యాదు దారుడు సమాయత్తం అవుతున్నట్లు తెలియ వచ్చింది. ఇలా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ తప్పుల మీద తప్పులు చేస్తున్నారని ఫిర్యాదుల మీద ఫిర్యాదులు పై “మేజర్ న్యూస్” లోతైన పరిశీలన చేసింది. ఇందులో కళ్ళు బైర్లు కమ్మే నిజాలు వెలువడ్డాయి. ఉదాహరణకు ఒక గ్రామం లో ఆరుగురు విద్యార్థులు మోడల్ స్కూల్లో సీట్లు కోసం దరఖాస్తు చేశారు. అందులో పెద్దాయన చెప్పిన రెండు సీట్లకు మొదట్లోనే నో చెప్పేసినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలియ వచ్చింది. మరో ఇద్దరు సీట్ల భర్తీ విషయం బయటకు వచ్చింది. 503 మార్కులు వచ్చిన బి సి “ఎ” విద్యార్థిని కి సీటు నుంచి తప్పించు కోడానికి సీటు ఇస్తా! కానీ హాస్టల్ లేదన్నారు. పాపం ఆ అమ్మాయికి తల్లి లేదు. కడు పేదరాలు. చేసేది లేక వేరే కాలేజీలో చేరవలసి వచ్చింది. అయితే అదే గ్రామంలో వేరొకరికి 464 మార్కులు వచ్చిన బి సి “డి” కి ప్రస్తుతం సీటు ఇచ్చినట్లు సమాచారం. తరువాత హాస్టల్ సీటు కూడా దక్కే భరోసాతోనే ఈ 464 అమ్మాయి జాయిన్ అయినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ స్పందించాలని మెరిట్ విద్యార్థుల తల్లి దండ్రులు నుండి డిమాండ్ వినిపిస్తోంది .సీట్లు భర్తీ విషయంలో ప్రిన్సిపాల్ నాలుగు గోడల మధ్య ఎన్నో తప్పులను చేస్తుండగా, ఆ బంధనాల అన్నిటిని చేదించుకొని రోజు ఏదో ఒక తప్పు జరుగుతున్నట్లు ఆధారాలతో సహా బయటికి వస్తున్నాయి. వీటిని ప్రిన్సిపాల్ ఖండించలేక నిజాలను నిగ్గు తేల్చిన ” విలేకరి పై ఫిర్యాదు చేయడమే పరిపాటిగా పెట్టుకున్నారు. ఇలాంటి వాటికి భయపడే లేదు. నిజాలు తేలే వరకూ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. మరో పక్క ప్రిన్సిపాల్ ధోరణిపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఆదర్శ పాఠశాల లో జరుగుతున్న అవకతవకలపై”మేజర్ న్యూస్” లో రాసిన రాతలు నిజమా! ప్రిన్సిపాల్ వాదన నిజమా! ఏది నిజం. ఏది అబద్ధం తేల్చాల్సిన అవసరం, అవశ్యకత డి ఈ ఓ పై ఎంతైనా ఉంది. తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించాలని విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పని చెయ్యాలి: ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి జూలై 5 మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పని చెయ్యాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు మండలాల కూటమి నాయకులు, అధికారులతో పి-4 యాక్షన్ ప్లాన్ పై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ2047-పేదరికం లేని చీపురుపల్లి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పేదల సాధికారత కోసమే పి ఫోర్ అమలు చేయడం జరుగుతుందని అధిక ఆదాయ వర్గాల వారిని గుర్తించి అట్టడుగున ఉన్న పేద కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా ఈ పథకం ద్వారా కృషి చేయాలన్నారు. 2047 నాటికి ప్రజలలో ఆదాయ అభివృద్ధిని పెంపొందింపజేసి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా రాష్ట్రాన్ని నిలబెట్టాలన్నారు. ఈ మేరకు దాతలను, స్వచ్ఛంద సంస్థలను అప్రమత్తం చేసేందుకు అధికారులు కృషి చెయ్యాలన్నారు. అభివృద్ధి చెందుతున్న భారత్ కు అనుగుణంగా పేదరిక నిర్మూలన, ఉపాధి, నీటి భద్రత, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ, సాంకేతిక గ్లోబల్ టెక్నాలజీ వంటి పది సూత్రాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలన్నారు. కేంద్రం “వికసిత్ భారత్ 2047”గా తీసుకుంటున్న దశలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలతో స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాన్ని పురోగతి పథంలోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ పనిచేయాల్సిన సమయమని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, తెలుగుదేశం నాయకులు రౌతు నారాయణరావు, ఇజ్జిరోతు రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, తహశీల్దార్ ధర్మరాజు, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, ఏ ఎస్ ఓలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 5 (మేజర్ న్యూస్):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీ వరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడితూ, అల్లూరి సీతారామరాజు యొక్క జీవితాన్ని అలాగే అతని యొక్క ధైర్య సాహసాన్ని క్షుణ్ణంగా తెలిపారు.ఆ రోజుల్లో బ్రిటిష్ వాళ్ళని ధైర్య సాహసాలతో ఎదురెడ్డీ వెనక్కి పంపించిన ఘనత ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు ధైరీ సాహసాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.రామయ్య మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వాళ్ళ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఘనత దక్కిందన్నారు. అలాగే సీతారామరాజు గురించి ఒక స్కిట్ విద్యార్థుల చేత ప్రదర్శించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు సీతారామరాజు యొక్క పాటను కూడా ఆలపించారు. దీనిలో భాగంగా కళాశాల చరిత్ర అధ్యాపకురాలు శ్రీవాణి మాట్లాడుతూ, విద్యార్థులంతా ఎంతో ధైర్య సాహసాలు కలిగి ఉండాలని, భవిష్యత్తులో విద్యార్థులంతా ఉన్నత శిఖరాలకు వెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎస్ కోఆర్డినేటర్ కల్పన, అధ్యాపకులు తులసి, అశోక్ కుమార్, సత్య రావు, శాంత, చిన్నారావు, కృష్ణారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతో సత్ఫలితాలు: మంత్రి సంధ్యారాణి





**మెంటాడ( మేజర్ న్యూస్) జూలై 5:** కూటమి ప్రభుత్వ సుపరిపాలనతో సత్ఫలితాలు అందుతున్నాయని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం మెంటాడ మండల కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు వెంకటరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలను అమె ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రాధాన్య క్రమంలో అమలుచేస్తున్నామని అన్నారు. జగన్ జమానాలో జరిగిన విధ్వంసంవల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ముందుకు వెళ్తోందని చెప్పారు. ఈనెలలోనే అన్నదాత సుఖీభవ కింద రైతన్నలకు నిధులు విడుదలవుతాయని వెల్లడించారు. ఆగస్టు15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకాబోతోందని అన్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ తల్లికి వందనం అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని తెలిపారు. కుట్రలు కుతంత్రాల జగన్ పార్టీకి కాలం చెల్లిందని విమర్శించారు. జరుగుతున్న మంచిని చూసి కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి సంధ్యారాణి కోరారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. చిరు వ్యాపారులతో మమేకం:- మంత్రి సంధ్యారాణి కూరగాయలు,పకోడీ,చాకలి,కిరాణా వ్యాపారులవద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు కొనుగోలు చేశారు. బజ్జీ బండివద్దకు వెళ్లి పకోడీలు చేసి సందడి చేశారు.కొనుగోలు చేసిన కూరగాయలు,పకోడీ లకు నగదు చెల్లించారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు చలుమూరి వెంకటరావు,జి అన్నవరం, రాయపల్లి రవి శంకర్,గౌరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం



**సీతానగరం జూలై 5 మేజర్ న్యూస్:** నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా పెంపుడు కుక్కలకు టీకాలను వేస్తున్నామని మండల పశు వైద్యాధికారి రామారావు తెలిపారు. ఈ మేరకు సీతానగరం పశు వైద్యశాల దగ్గర నిర్వహించడం జరుగుతుందనీ పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నీరోధిక టీకాలను వేస్తామని అన్నారు. కావున మీ యొక్క కుక్కలకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని కోరారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం



**అచ్యుతాపురం, జులై 5, మేజర్‌న్యూస్:** హరిపాలెం వందలాపల్లి లో వెలసి ఉన్న శ్రీ పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 18 వ వార్షికోత్సవం సంధర్భంగా "సమరసతా సేవా ఫౌండేషన్"ఎలమంచిలి సబ్ డివిజన్ సభ్యులు బి వి రమణ, కొల్లి అప్పారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఆధ్యాత్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుండి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు సాయంత్రం 5 గంటల నుండి శ్రీ భగీరథమ్మ కోలాటం బృందం వారిచే కోలాటం భజనలతో స్వామివారి ఊరేగింపు ఏర్పాట్లు చేశారు. వెంకటేశ్వర ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా క్షీణించిన కుటుంబానికి అండగా పవన్ సాయి హాస్పిటల్



**అచ్యుతాపురం, జులై 5, మేజర్‌న్యూస్:** జూన్ 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గోవిందపాలెం గ్రామానికి చెందిన అప్పలరాజు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఆయనను అచ్యుతాపురంలోని పవన్ సాయి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ డాక్టర్ రామారావు బాధితుడి పరిస్థితిని అర్థం చేసుకొని, డబ్బులు లేకుండానే హృదయపూర్వకంగా వైద్యం అందించారు. అంతే కాకుండా, బాధితుడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన డాక్టర్ రామారావు... సొంత ఖర్చులతో రూ.20,000 నగదు సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సహాయంతో మానవతా విలువలు ఇప్పటికీ బతికే ఉన్నాయన్న నమ్మకాన్ని పునరుద్ధరించిన డాక్టర్ రామారావును గోవిందపాలెం గ్రామస్తులు ఘనంగా అభినందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, "ఇలాంటి డాక్టర్లు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయం. ఇది మిగతా ప్రైవేట్ హాస్పిటల్లకు కూడా ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు.

## శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలానికి కసరత్తు



**రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలానికి అధికారులు శనివారం వివిధ స్థలాలు పరిశీలించారు. పెరుగు తున్న కొత్త ఆవాసాలు, వ్యాపార సంస్థలు, ప్రజలు కారణంగా ప్రతిరోజు సుమారు 10 టన్నులకు పైగా చెత్త పోగు అవుతుంది. ప్రస్తుతం దీనిని జిల్లా పరిషత్ హై స్కూల్, తాసిల్దార్ కార్యాలయల వద్ద నున్న ప్రభుత్వ స్థలంలో పోగులుగా పోస్తున్నారు దీనివలన విద్యార్థులు అధికారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ అవస్థల నుంచి బయటపడేందుకు పంచాయతీకి శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలాన్ని కేటాయించాలని పంచాయతీ సర్పంచ్ గెంజి మంగ, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి లు తాసిల్దార్ ను కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ స్థలాలను తాసిల్దార్ అంబేద్కర్, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి, మండల సర్వేయర్ శ్రీనివాస్, సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ , రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు లు పరిశీలించారు. ఈ స్థలాల్లో అభ్యంతరం లేని వాటిని గుర్తించి డంపింగ్ యార్డ్ కు కేటాయిస్తామని తాసిల్దార్ తెలిపారు.

## గొర్ల ధర్మవరంలో సుపరిపాలన తొలి అడుగు



**అచ్యుతాపురం, జులై 5, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం గొర్లి ధర్మవరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఎన్నో హామీలను అమలు చేసిందని, తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు, ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థులకు కిట్, అన్నా క్యాంటీన్ ను పునరుద్ధరించి పేదవారి ఆకలి తీర్చిందని, గత వైసిపి ప్రభుత్వం లో అక్రమాలను మన ప్రభుత్వం బయటకు తీసుకు వస్తుందని, గత ప్రభుత్వంలో విధ్వంసం జరిగిందని, మన ప్రభుత్వం వికాసం వైపు అడుగులు వేస్తుందని, త్వరలోనే సూపర్ సిక్స్ హామీలు అన్ని అమలు చేస్తామని, ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, అన్నదాతను ఆదుకునేందుకు త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం అవుతుందని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ప్రజల వద్దకు వెళ్లి మన ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీల తులసీరామ్, మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, మండల ఉపాధ్యక్షులు దేశం శెట్టి వెంకటరమణ, ఎంపీటీసీ నీరుకొండ నరసింగరావు, క్లస్టర్ ఇంచార్జ్ యాండ్రా అప్పలనాయుడు, ఐటీడీపీ ఇన్చార్జి చిన్నయ్య నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు రాయి శ్రీను, పెంటారావు,గొర్లి సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రయ్య నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**అచ్యుతాపురం, జులై 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి నాయకులతో కలిసి ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం పూడిమడక సముద్రంలో గల్లంతైన చోడిపల్లి ఎర్రయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా సముద్రంలో ఒడిస్సా వైపు కోస్ట్ గార్డ్ ద్వారా గల్లంతైనా వ్యక్తి కోసం హెలికాప్టర్ మరియు కోస్ట్ గార్డ్ స్టీమర్లు ద్వారా సెర్చింగ్ జరుగుతుందని చెప్పడం జరిగింది. కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పిబి బిఎస్ఎన్ బుచ్చిరాజు..



**సబ్బవరం, జూలై 5, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గం పంచకర్ల రమేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (SAAP) డైరెక్టర్ పిబిఎస్ఎన్ బుచ్చిరాజు మరియు EX MPTC మండల ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, బర్ల రమణ,95 వార్డ్ ప్రెసిడెంట్ దాట్ల మధు. టిడిపి అధ్యక్షులు కరక దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## "ఏడాది పాలనలో తొలి అడుగు"

### - మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి



**సబ్బవరం, జూలై 5, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం మొగలి పురం గ్రామంలో" ఏడాది పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఆయిల్ పెడ్ కార్పొరేషన్ చైర్మన్, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డోర్ టు డోర్ తిరుగుతూ ప్రభుత్వ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు..గండి బాబ్జి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఏడాది పాలన పూర్తి కావడం చేత ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవాలని చెప్పడం జరిగింది. పెన్షన్, రైతులకు వరి విత్తనాలు, తల్లికి వందనం ఈ పథకాలని ప్రజలకు అందినవ లేదా అని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారని గండి అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గండి వంశీ దీప్, తమరాన బంగారు నాయుడు, అంగటి నానాజీ, బైలపూడి రాంబాబు, గండి నరేష్, రంగలి సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం



**రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఈనెల 9 బుధవారం నాడు ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించనున్నామని వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వద్దే సత్యారావు తెలిపారు. స్థానిక స్టార్ వన్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరానికి విశాఖపట్నం ఎన్నారై ఆస్పత్రి కార్డియాలజిస్ట్ మీసాల సుజిత్ కుమార్ వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులకు వైద్య సహాయం అందించడంతోపాటు ఈ సిజి కూడా ఉచితంగా తీస్తారని ఆయన చెప్పారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ శిబిరానికి తరలివచ్చి వైద్య సహాయం పొందాలని ఆయన కోరారు.

## పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న నిర్మాణాలు గుర్తింపు



**రావికమతం, జూలై 5, మేజర్‌న్యూస్:** మండలంలో పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న వివిధ నిర్మాణాలను డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామి ఆధ్వర్యంలో శనివారం కొలిచారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు మేరకు రావికమతం, మేడివాడ, చినపాచలి, గొంప, గుడ్డిప, తదితర గ్రామాలలో పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన సినిమా హాలు, ఫ్యాక్టరీలు 15 వరకు ఉన్నాయని జిల్లా కేంద్రం నుంచి తమకు ఆదేశాలు వచ్చేయని స్వామి తెలిపారు. వీటి ఖచ్చితమైన విస్తీర్ణం నకు సంబంధించిన నివేదిక ఇవ్వాలన్న ఉత్తర్వుల మేరకు సర్వే సిబ్బంది సహకారంతో కొలతలు చేపట్టేమన్నారు.

## విస్తృతంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**దేవరాపల్లి, జులై 5, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఏ. కొత్తపల్లి, ఎం. అలమండ, దేవరాపల్లి, తారువ తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటా తిరిగి తెలుగుదేశం చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏ. కొత్తపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, బూత్ ఇంచార్జి పెద్దాడ ఎరుకు నాయుడు, ఎం. అలమండలో నీటి సంఘం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, తారువలో గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లు సరోజ శ్రీనివాసరావు, దేవరాపల్లి గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు, బి. కింతాడలో రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు, గరిసింగ్ లో మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.

## సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో బండారు

**వి మాడుగుల, జూన్ 5, మేజర్‌న్యూస్:** మాడుగుల గ్రామంలో హై స్కూల్ కాలనీ లో శాసన సభ్యులు బండారు సత్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా ప్రభుత్వ పాలన బాగుందా అని స్వయంగా శాసన సభ్యులు అడిగి



తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాడుగుల మార్కెటింగ్ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్ బుద్దాల రమణ కాశి బాబు వమ్మలి మాజీ సర్పంచ్ నందారపు సన్యాసిరావు యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బాబ్జి సత్తిబాబు సూర్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలి



**దేవరాపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** కార్మికులకు వ్యతిరేకంగా ఉండే లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బీటి దొర డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని శనివారం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం కనీస వేతనం కుటుంబం బ్రతకడానికి రూ. 26 వేలు ఇవ్వాలని సూచన చేసిందన్నారు. ఈ సిఫార్సులు ఎక్కడ అమలు చేయలేదని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీసం సంవత్సరానికి ఒకసారి కార్మిక నాయకులతో చర్చించి వారి జీతభత్యాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, బీసీలు అందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న హామీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మల్లన్న నాయుడు తదితరులు ఉన్నారు.

## వంగవీటి రంగా 78వ జయంతి ఘన నివాళులు అర్పించిన కాపు నాయకులు



**మునగపాక, జులై 5, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ మండల లో పల్లపు ఆనందపురం గ్రామంలో దివంగత నేత వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, కాపు సామాజిక సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవసోమవరం గ్రామానికి చెందిన కాపు సంఘ నాయకుడు తుమ్మల త్రినాద్, మాజీ ఎంపీటీసీ కోలా నాగేశ్వరరావు, కర్రి కేశవ పాల్గొన్నారు.వంగవీటి రంగా సేవలు, సామాజిక న్యాయానికి చేసిన త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించారు. ఆయన ఆశయాలపై కొనసాగుతూ కాపు సామాజిక అభ్యున్నతికి పని చేయాలనే సంకల్పాన్ని వారు వ్యక్తపరిచారు.అచ్చుతాపురం మండల కాపు సంఘం అధ్యక్షుడు గంజి రామకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధి సూచికలపై ఎంపీడీవోలకు శిక్షణ




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 5, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలపై తయారుచేసిన సూచిక 2.0 ప్రశ్నలు సమాధానాలు అందించే విషయమై అనకాపల్లి జిల్లా విశాఖపట్నం జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎంపిక చేసిన పంచాయతీ కార్యదర్శులు , డిజిటల్ అసిస్టెంట్లకు విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఒక్కరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సమావేశంలో పంచాయితీ అభివృద్ధి సూచికలలో పొందుపరిచిన తొమ్మిది మంది ప్రత్యేక దృష్టి మరియు 22 అంశాలకు సంబంధించిన విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమాధానాన్ని నింపేటప్పుడు సరిగా నింపాలని సూచించారు. వీటి ద్వారా దేశంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు లభించే అవకాశం ఉందని కావున గ్రామపంచాయతీ అభివృద్ధిని సక్రమమైన రీతిలో చూపించారని సూచించారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నారాయణమూర్తి ,డిప్యూటీ సీఈవో రాజ్ శేఖర్ ,డి పి ఆర్ సి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి , విశాఖపట్నం డిపిఓ శ్రీనివాసరావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

### విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన సిపిఐ




**నర్సీపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** విద్యుత్ భారాలు వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా ఈ రోజు నర్సీపట్నం పెదబొడ్డేపల్లి సెంటర్ నుండి ర్యాలీ గా బయలుదేరి పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలనీ, స్మార్ట్ మీటర్ల బిగించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని,అదానీతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారనీ ఈ సర్దుబాటు చార్జీల మొత్తం 15485 కోట్ల రూపాయలు సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం పడిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ భారం రాబోయే 25 సంవత్సరాలకు లక్షా పదివేల కోట్ల రూపాయలు భారం పడనుందని వాపోయారు.కావున ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలనీ, స్మార్ట్ మీటర్ల బిగించే కార్యక్రమాన్ని ఆపివేయాలని,అదానీ తో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నర్సీపట్నం సిపిఐ టౌన్,రూరల్ కార్యదర్శిలు గొల్లు గురుబాబు, ఎమ్.లక్ష్మి జిల్లా సమితి సభ్యులు జి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురజాపాలెలో ఆటిజం సపోర్ట్ శిక్షణా కేంద్రం ఏర్పాటు



**అచ్యుతాపురం, జూలై 5, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం గురజాపాలె గ్రామంలో ఆటిజం సపోర్ట్ శిక్షణా కేంద్రం మరియు కోస్టల్ ఆంధ్రా ప్రత్యేక ఉపాధ్యాయ సిబ్బంది శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం గురజాపాలెలోని పాఠశాలను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు రాష్ట్ర సమగ్ర శిక్ష ఆటిజం కేంద్రాల ఎక్స్పర్ట్ శ్రీ రామ్ కమల్ మనోజ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు తెలిపారు, అచ్యుతాపురం మండలం గురజాపాలెలో ఆటిజం శిక్షణాకేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఒకేషనల్ ట్రైనింగ్, లెర్నింగ్ సపోర్ట్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్, మాథ్స్, రోబోటిక్స్ ల్యాబ్స్, అడ్వాన్స్డ్ ఫిజియో మరియు న్యూరో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయబడతాయి. అంతేకాక, కోస్టల్ ఆంధ్రా ప్రాంతంలోని ప్రత్యేక ఉపాధ్యాయులకు ఆటిజం పై శిక్షణా కార్యక్రమాలు కూడా అందించబడతాయని వెల్లడించారు. అలాగే, దివ్యాంగ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి హైడ్రోథెరపీ మరియు ఈతకొలను వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్య భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష సంస్థల సహకారంతో ఆటిజం సపోర్ట్ కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం గా విలువైనదని వారు పేర్కొన్నారు. ఈ కేంద్రాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆటిజం దివ్యాంగ విద్యార్థులకు ఉపకారం కలుగుతుందని, వారు మరింత మంచి జీవితాన్ని గడపగలరో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల డిజిటల్ విద్య రాష్ట్ర రిసోర్స్ పర్సన్, ప్రత్యేక ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి నాయుడు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి అనాలోచిత నిర్ణయాలతో గిరిజనులు అవస్థలు

### : మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి







**కొత్తూరు, జులై 5, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తీసుకొన్న అనాలోచిత నిర్ణయాలు వలన రేషన్ సరకుల కోసం గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని వైసీపీ రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. రేషన్ సరకులు ఇంటింటి కి తీసుకొని వెళ్ళాలనే ఉద్దేశ్యం తో వైసీపీ ప్రభుత్వం యం డి యు వాహనాల ద్వారా నిత్యావసర వస్తువులు ఇంటింటికి సరఫరా చేసేదని, అసౌకర్యం కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని ఆమె అన్నారు. ఆమె గొట్టిపల్లి పరిది లో రేషన్ సరఫరాను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజనులు రేషన్ ఎలా తీసుకొని వెళ్తున్నారో పరిలించారు. కొండల పై నాలుగైదు కిలోమీటర్లు గొట్టిపల్లి నడచి వచ్చి రేషన్ బియ్యం నెత్తిన మోసుకెళ్లడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని సందర్భా ల్లో రెండు మూడు సార్లు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రేషన్ తీసుకొన్న తర్వాత బియ్యం మూటలు నెత్తిన పెట్టుకొని నాలుగైదు కిలోమీటర్లు కొండఎక్కాల్సిన పరిస్థితి ఉందన్నారు. గొట్టిపల్లి వచ్చిన గిరిజనులతో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముచ్చటించారు. ఆమె వెంట కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనంద రావు, కృష్ణమోహన్, గంధవరపు నాగేంద్ర, మంగి నరసింహ రెడ్డి,తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన



**ఆమదాలవలస, జూలై 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చింతాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. మండల విద్యాశాఖ కార్యాలయం నుండి సిఆర్‌ఎంటి దుప్పలపూడి శ్రీనివాసరావు, పిటిఐ బొడ్డేపల్లి పాపినాయుడు , బొడ్డేపల్లి వరహాలనాయుడు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 7 వ వార్డు చింతాడ 1, 2 అంగన్వాడి సెంటర్లను సందర్శించారు. దీనిలో భాగంగా 5 సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అంగనవాడి కార్యకర్తలను కోరారు. ఈ అకాడమిక్ సంవత్సరంకి మొత్తం 12 మంది విద్యార్థులను స్థానిక మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల చింతాడలో చేర్పించామని సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని అంగన్వాడి సెంటర్స్ నుండి పిల్లల్ని జాయిన్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపతానికి కృషి చేయాలని కోరడమైనది.మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, వారి ద్వారా విద్యా బోధన విద్యార్థులకు అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికీ "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర" లో భాగంగా 8 రకాల కిట్స్ ఇస్తున్నారని , మంచి పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు రాజులమ్మ, భారతి , ఆయాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగుతో గ్రామస్థులు హర్షం



**నందిగాం, జూలై 4, మేజర్‌న్యూస్:** టెక్కలి నుండి నందిగామ మండలం వల్లవ రాయుడుపాడు గ్రామానికి రోజూ నడిచే పల్లె వెలుగు బస్సు ఇప్పుడు కొత్తగా పాలూరు, మొజ్జువాడ, మణిగం గ్రామాల మీదుగా వల్లభ రాయుడుపాడు వెళ్ళి తిరిగి మళ్లీ అదే గ్రామాల మీదుగా రావడం వలన సంబంధిత గ్రామాల ప్రజలు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు గారికి రాష్ట్ర మంత్రివర్యులు అచ్చం నాయుడు గారికి సంబంధిత గ్రామాల ప్రజలు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## లక్ష్మణ మూర్తి మృతికి సంతాపం తెలిపిన దువ్వాడ శ్రీకాంత్



**పలాస, జూలై 5, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాల సంఘం మాజీ కౌన్సిలర్ దేవ లక్ష్మణ మూర్తి ఇటీవల అకాల మృతి చెందడంతో శనివారం టిడిపి నేత, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ తన సంతాపాన్ని తెలియజేశారు.దివంగత దేవ లక్ష్మణ మూర్తి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లక్ష్మణ మూర్తి కుటుంబానికి పరామర్శించి..తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ..దేవ లక్ష్మణ మూర్తి కుటుంబీకులతో తనకు సుదీర్ఘకాలం నుంచి అనుబంధం ఉందని,కౌన్సిలర్ గా వార్డు అభివృద్ధికి విశేష సేవలు అందించి,పట్టణ ప్రజల అభిమానాన్ని పొందారన్నారు.తనకు ఎంతో ఆత్మీయులైన దేవ లక్ష్మణమూర్తి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఉద్యోగి చల్ల రమేష్,గుండుపల్లి మోహన్ రావు,కుటుంబ సభ్యులు జర్నలిస్ట్ నాని,వంకల.రాజారావు, ప్రముఖ వ్యాపారవేత్త పెంట.రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

## చక్రపాణి కుటుంబాన్ని పరామర్శించిన కలమట



**కొత్తూరు, జులై 5, మేజర్‌న్యూస్:** మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జడ చక్రపాణి మృతి చెందడం తో ఆయన కుటుంబాన్ని మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు పరామర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసు కొన్నారు. మెట్టూరు అభివృద్ధి కి కృషి చేశారని అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు తల్లి అనారోగ్యం తో మృతి చెందడం తో హెచ్ యం నివాసం ఉంటున్న గూన భద్ర గ్రామం వెళ్లి తులసీ వర ప్రసాదరావు పరామర్శించారు. ఆయన వెంట కొత్తూరు మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు, పడాల వెంకట కృష్ణ, కర్లెమ్మ మాజీ ఉపసర్పంచ్ బోర శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి : సిపిఐ డిమాండ్




**నరసన్నపేట, జూలై 5, మేజర్‌న్యూస్:** ప్రజల పైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల పైన ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు. ఈరోజు నరసన్నపేట మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలపై విద్యుత్ బారాలను మోపడం సరికాదని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అని చెప్పిన తెలుగుదేశం పార్టీ ఈ రోజున స్మార్ట్ మీటర్లను రంగంలోకి తీసుకువచ్చి స్మార్ట్ మీటర్లను బిగిస్తున్న పరిస్థితి అందరికీ తెలిసిందే నని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయమని డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయిందని అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట గా ప్రభుత్వం కొనసాగుతుందని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మోసగించవద్దని,రాష్ట్రంలోడబల్ఇంజన్ సర్కార్ ప్రభుత్వం కరెంట్ చార్జీల భారాన్ని తొలగించాలని స్మార్ట్ మీటర్లు సాగుతున్న దోపిడీని అరికట్టలని,స్మార్ట్ మీటర్ రద్దు చేయాలననీ అదా నీతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి ముఖ్యమంత్రి పారదర్శకత్వం నిరూపించుకోవాలని అన్నారు. ఒక ప్రక్క పేద ప్రజలు పొట్టకూటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలా కరెంటు చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో ఇప్పటికే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెను బారాన్ని మోపిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ లను రద్దుచేసి, కరెంట్ చార్జీలు తగ్గించాలని లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధుసూదన రావు, భాస్కరరావు, వెంకటరమణ, లవుడు,చిన్నబాబు, కర్ణవీరుడు, రాజు, రాములమ్మ, అమరనాథ్, ఎర్రయ్య, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల సంతోషం

### : టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



**సారవకోట, జూలై 5, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలోని కొత్తడ్డపనస,వెంకటాపురం గ్రామాల్లో పర్యటించి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నాను. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు , వివరిస్తూ..కరపత్రాలు పంపిణీ చేసి కుటంబ సభ్యులు తో సెల్ఫ్ పిక్ తీసి మరియు విరాలు వాళ్ళ నుండి రాబట్టు కొని రాష్ట్ర పార్టీ రూపొందించిన మై టీడీపీ యాప్ అప్ లోడ్ స్వయంగా చేయటం జరిగిందన్నారు. సారవకోట మండలం'లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు, పూర్తి స్థాయిలో రహదారులు అభివృద్ధికీ, బొంతు లిఫ్ట్ ఇరిగేషన్ తదితర అభివృద్ధికు స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి చర్యలు తీసుకుంటున్నారు.సమర్ధ వంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుంది ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం అమలు చేయడం జరిగిందిని ఈ సందర్భంగా వివరించిన సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.

# నియోజకవర్గ విజన్ కార్యాచరణ"పై తొలి సంతకం చేసిన స్పీకర్



**నర్సీపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధికి దిశానిర్దేశకంగా చేపట్టిన "నియోజకవర్గ విజన్ కార్యాచరణ" పై తొలి సమావేశం శనివారం నాడు నర్సీపట్నంలోని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సి వి ఏ పి యు ) అనే ప్రత్యేక యూనిట్‌ను అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌కు చైర్‌పర్సన్‌గా నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు,ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్‌గా ఆర్డీవో వివి రమణ గారు ఉంటారని స్పీకర్ తెలిపారు. యూనిట్‌లో సభ్యులుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల మండలాల ఎమ్ ఆర్ ఓ లు, ఎంపీడీవో, లు మరియు ఇతర శాఖల అధికారులు ఉంటారు. ఈ యూనిట్ కార్యాలయాన్ని నర్సీపట్నం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, ప్రత్యేకంగా ఎంపికైన ఐదుగురు "విజన్ స్టాఫ్" ఆధ్వర్యంలో కార్యాలయం పని చేస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గంలోని పేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించబడింది. నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యను సమగ్రంగా అధ్యయనం చేసి, దీర్ఘకాలిక పరిష్కార మార్గాలు సూచించే బాధ్యతను విజన్ స్టాఫ్ చేపడుతుంది. అదే విధంగా, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై విశ్లేషణాత్మక నివేదికలను రూపొందించి, ప్రతి మూడు నెలలకు జరిగే సమావేశంలో యూనిట్‌కు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ "నియోజకవర్గంలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ఈ రంగాలపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతకు తగిన శిక్షణ మరియు ప్రోత్సాహం అందించి, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం మా ప్రధాన లక్ష్యం. విజన్ కార్యాచరణ యూనిట్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్యను గణనీయంగా తగ్గించగలము" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అమలలో ఫలితాలు మరియు ప్రభావాన్ని ధృవీకరించేందుకు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని అధికారులకు స్పీకర్ సూచించారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎమ్మార్వోలు, మండల స్థాయి అధికారులు, విజన్ స్టాఫ్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగులపల్లి గ్రామ వైసీపీ కమిటీ ఎన్నిక



**మునగపాక, జులై 5, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ శనివారం నూతనంగా ఎన్నుకున్నారు యలమంచిలి మాజీ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు( కన్నబాబు రాజు),బొడ్డేడ ప్రసాద్( అరకు వైఎస్ఆర్సిపి పరిశీలకులు) గారి ఆదేశాల మేరకు. నాగులపల్లి వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులుగా కాంద్రేగుల ప్రకాష్, గ్రామ వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ గా మారిశెట్టి సతీష్, మల్ల. బాసు నీ గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పెద్దల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. వీళ్ళతోపాటు సెక్రటరీలు జనరల్ సెక్రటరీలు మరియు పార్టీ మెంబర్లను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో భారీ మెగా పార్కు మంజూరు చేయించిన కొణతాల

**- అనకాపల్లిలో భారీ మెగా పార్కుకు గ్రీన్ సిగ్నల్**

**- రూ. 5.35 కోట్లతో త్వరలో నిర్మాణం ప్రారంభం**



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలంలోని కొత్తూరు పంచాయతీలో 5.68 ఎకరాల విస్తీర్ణంలో భారీ మెగా పార్కును నిర్మించడానికి రంగం సిద్ధమైంది. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రతిపాదనల మేరకు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ విజయ కృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఈ ప్రాంతాన్ని పరిశీలించి ప్రతిపాదనలు పంపించారు. జూలై 4 గురువారం విశాఖపట్నంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో రూ. 5.35 కోట్లతో నిర్మించనున్న ఈ పార్కు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ మెగా పార్కు అన్ని వయసుల వారికి, ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడేలా రూపొందించబడుతుంది. ఇందులో పిల్లల కోసం ఆటస్థలం, యోగాసనాలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, అలాగే బాస్కెట్‌బాల్, టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్ కోర్టులు కూడా ఏర్పాటు చేయబడతాయి. ఈ ప్రాజెక్టుకు కృషి చేసిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ లకు అనకాపల్లి మండలం జనసేన, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన నాయకులు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, మేడిశెట్టి సత్తిబాబు, సత్య గోవింద, జ్యోతుల గణేష్, నీట్ నీటిపల్లి రాజు, మల్ల శ్రీను, మల్ల రాంబాబులు ఈ ప్రాంత ప్రజల తరఫున ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పార్కు అనకాపల్లి ప్రజల జీవనశైలిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బంగారమ్మ తల్లి ఆలయ ప్రాంతంలో క్లీన్ అండ్ గ్రీన్



**పెదగంట్యాడ, జులై 5, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజవర్గం 64వ వార్డు గంగవరం, చిన్న పల్లిపాలెం గ్రామాలలో శ్రీ బంగారమ్మ తల్లి పండుగ ఉత్సవ సందర్భంగా శనివారం ఆలయం ముందు పరిసరాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయం ముందు పరిసరాలలో కంచి తుప్పలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని స్థానికులు 64 వ వార్డు జనసేన ప్రెసిడెంట్ చోడిపిల్లి ముసలయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి కి తెలిపారు. ఆయన వెంటనే స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి జెసిబి, టిప్పర్లను రప్పించి పరిసరాలు పరిశుభ్రం చేయించారు. అమ్మవారి పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిసరాలు పరిశుభ్రం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి అశోక్, చిప్పల అప్పలరాజు, గండి అప్పలరాజు, కంబాల శ్రీను, గండి ప్రసాదు, యరబాల శ్రీను, ఓలిశెట్టి బంగారు రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ





**గాజువాక, జూలై 5, మేజర్‌న్యూస్:** గాజువాక బానోజీ తోటలోని గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ శనివారం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామిని ఏడు వారాలు నిష్టతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు. ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి ఆలయ ప్రాంగణంలో వేద పండితుల సమక్షంలో తులసి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. కావున భక్తులు యావన్మంది హాజరవ్వాల్సిందిగా నిర్వాహకులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాండ్రంగి జయరాజ్ ,పెంటకోట రాజు,కొవిరి జానకి, గొరుసు రామలక్ష్మి, దేవి టీచర్, తిప్పల స్వాతి,శరగడం సావిత్రిమ్మ, ఆర్. లత,గవర లక్ష్మి, నాగమణి, హిమజ, పద్మ, భవాని, కుమారి, రమ, గౌరీ, కల, బుజ్జమ్మ, లత,శ్రీలక్ష్మి, చాముండేశ్వరి, సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి జరగడం కోసం ఎవరినైనా ఎదిరిస్తా

**: ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**



**పరవాడ, జూలై 5, మేజర్‌న్యూస్:** లంకెలపాలెం జంక్షన్ మీదుగా ప్రతిరోజు ప్రయాణిస్తున్న బొగ్గు మరియు ఫ్లైయాష్ లారీలు నిబంధనలకు విరుద్ధంగా అదిక లోడులతో కనీసం తార్పల్లిన్స్ కూడా కట్టకుండా అతి వేగంగా ప్రయాణం చేయడం పై పెందుర్తి శాసనసభ్యుడు పంచకర్ల రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.బొగ్గు లారీల యాజమాన్యాలకు ఎన్నిసార్లు దీనిపై హెచ్చరికలు జారీ చేసిన వారు పట్టించుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. లంకెలపాలెం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ బొగ్గు లారీ మరియు ఫ్లైయాష్ లారీలు రవాణాపై ఎన్నోసార్లు తనకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం ఏర్పాటు చేసే వరకు ఓపిక పట్టాలంటూ వారికి నచ్చజెప్పి బొగ్గు లారీ యాజమాన్యాలకు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వారు కనీసం వాటిని పట్టించుకోకుండా యధావిధిగా రవాణా చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా అధిక లోడుతో అతి వేగంగా ఈ బొగ్గు లారీలు ఈ మార్గం గుండా ప్రయాణం చేయడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తాజాగా లంకెలపాలెం జంక్షన్ లో జరిగిన అతిపెద్ద రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందడం తనను కలచివేసింది అన్నారు. ఏది ఏమైనా ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న ఈ బొగ్గు లారీల విషయంలో అవసరమైతే ప్రజలతో కలిసి పోరాటానికైనా తాను సిద్ధమేనని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్లేయాష్ బొగ్గు లారీల యాజమాన్యాలు రవాణాలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీటి విషయంలో సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటేనే మార్పులు వస్తాయని అన్నారు.

## ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం తగదు

**-టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్**



**ఆమదాలవలస, జూలై 5, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ( శ్రీకాకుళం రోడ్డు) రైల్వే గూడ్స్ షెడ్ హరిచంద్రపురంకి తరలి వెళ్ళిపోతుందని వైకాపా ఇంచార్జ్ చింతాడ రవికుమార్ చేసిన ఆరోపణలో నిజము లేదని టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ తన ఉనికి కోసం చింతాడ రవికుమార్ లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను ఆందోళనకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. ఆమదాలవలస నుండి రైల్వే గుడ్ షెడ్ తరలిపోతుందని అనడానికి మీ దగ్గర ఏమైనా ఆధారాలతో ఉంటే వాటితో నిరూపించగలరని ప్రశ్నించారు. జిల్లాలో సమర్థవంతమైన నాయకత్వంతో పాటు ఎమ్మెల్యే కూన రవికుమార్ సమర్థవంతముగా పనిచేసిన నాయకుడని అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఆయన చేసిన అభివృద్ధిని చూడలేక అర్థము లేని ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. భారతదేశంలో పెద్దదైన రైల్వే వ్యవస్థపై ఎటువంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు ఆరోపించడం తగదని హెచ్చరించారు. గుడ్ షెడ్ లో పనిచేస్తున్న ఏ ఒక్కరికి అన్యాయం జరగదని అన్నారు. వైకాపా ఆరోపణలు చేసేటప్పుడు ప్రజలు నమ్మే విధముగా ఉండాలి తప్ప రెచ్చగొట్టే మాటలు ఆడవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఇంజరాపు విశ్వనాథం, నాగళ్ళ మురళీధర్, కొండబాబు, బోనెల అప్పారావు, గురుగుబెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌తో కక్షిదారులకు మేలు

**పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి**



**పలాస, జూలై 5, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ తో కక్షిదారులకు మేలు అని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పలు కేసులు పరిష్కారం అయ్యాయి అని జడ్జి యు.మాధురి తెలిపారు.ఈ సందర్భంగా జడ్జి మాధురి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ తో అనేక మంది కక్షిదారులు లబ్ది పొందుతున్నారని,శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో 98 క్రిమినల్ కేసులు,4సివిల్ కేసులు, నేరం అంగీకారించిన కేసులు లో 146 అడ్మిషన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10 వేలు రూపాయలు చొప్పున,పబ్లిక్ గా మందు త్రాగినందుకు వెయ్యి రూపాయలు అపరాధ రుసుం విధించిన్నట్లు జూనియర్ సివిల్ జడ్జి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫయాజ్ అహ్మద్,వైస్ ప్రెసిడెంట్ బికేఆర్.పట్నాయక్,జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్ రాజు,లోక్ అదాలత్ మెంబెర్ జి.ప్రభాకర్,రవి కుమార్ పట్నాయక్, చందశేఖర్,రాజారత్నం నాయుడు,తాండ్ర మురళి,పిండి వెంకటరావు,కొమర.దేవరాజు, ఎంపిపి రమేష్,కాశీబుగ్గ సిఐ.సూర్యనారాయణ,కక్షి దారులు,కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఏ సి యస్ అధ్యక్షులుగా మాతల గాంధీ



**కొత్తూరు, జులై 5, మేజర్‌న్యూస్:** కొత్తూరు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గా మాతల గాంధీ ని నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. డైరక్టర్లు గా అరుబోలు దశరథరావు, చోడవరపు రాముసు నియమించి నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రభుత్వం త్రీ మేన్ కమిటీ పేరుతో సొసైటీ అధ్యక్షులు ఇద్దరు డైరక్టర్లు నియమించేందుకు సహకార శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపించినట్లు తెలిసింది.కొద్ది రోజుల్లో అధికార ఉత్తర్వులు వెలువడ నున్నాయి. కూటమి ప్రభుత్వం తమ క్రియాశీల కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టేందుకు సిద్దమైంది. పూర్వపు శ్రీకాకుళం జిల్లాలో ఇరవై ఎనిమిది సహకార సొసైటీలకు త్రీమెన్ కమిటీ పేరుతో చైర్మన్, ఇద్దరు డైరక్టర్లు నియమించేందుకు అధికార కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 2013సంవత్సరం లో సహకార సంఘాలకు అప్పటి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. ఎన్నికలు జరిగిన సహకార సంఘాలు ఐదు సంవత్సరాలు అధికారం ఉన్నాయి. అయితే 2019 లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించ కుండా త్రీమెన్ కమిటీ పేరుతో సొసైటీ కి చైర్మన్, ఇద్దరు డైరక్టర్లు అరునెలలు పదవిలో ఉండేవిధంగా నామినేటెడ్ చేస్తూ వచ్చింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అదే ఆనవాయితీ కొనసాగించాడానికి నిర్ణయించినట్లు సమాచారం.

## ఘనంగా సూర్యనారాయణ మూర్తి 100 వ జయంతి వేడుకలు



**టెక్కలి, జూలై 5, మేజర్‌న్యూస్:** ప్రముఖ వ్యాపార వేత్త సామజిక వేత్త వ్యాపార వర్తక సంఘ నాయకులు రోటరీ క్లబ్ అధ్యక్షులు స్వర్గీయ టంకాల సూర్యనారాయణ మూర్తి 100 వ జయంతి వేడుకలు సిద్ది వినాయక వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు గంగరాపు మల్లేశ్వర రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా టి ఎస్ ఎన్ రమణ పాల్గున్నారు. టంకాల సూర్యనారాయణ మూర్తి, టి ఎస్ ఎన్ మూర్తి మెడికల్ షాప్ యాజమానగా అందరికి సుపరిచితులు. సందర్భంగా సంఘ సభ్యులు టి ఎస్ ఎన్ మూర్తి టెక్కలికి చేసిన సేవలను కొనియాడారు, విశ్రాంతి ఉపాధ్యాయులు ప్రధాన హరిస్చంద్ర రావు మాస్టారు మాట్లాడుతూ టెక్కలిలో డిగ్రీ కళాశాల రావటానికి స్వర్గీయ తట్టికోట జోగారావు తో కలిసి టి ఎస్ ఎన్ మూర్తి చేసిన కృషి ఫలితంగా టెక్కలికి డిగ్రీ కళాశాల రావటంవలన ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్త ఇచ్చారు అని అన్నారు. అయన టెక్కలి కి చేసిన సేవలు చిరస్మరినీయం అని అన్నారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలాదాత గా ప్రముఖ మందుల వ్యాపరిగా మద్యం వ్యాపారిగా సామాజిక వేత్తగా వర్తక సంఘ నాయకునిగా రోటరీ క్లబ్ సభ్యుని గా డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శి గా సేవలు అందించారు అని కొనియాడారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన టంకాల వెంకటరమన ( టి ఎస్ ఎన్ రమణ) గారికి సంఘ సభ్యులు స్వర్గీయ మూర్తి దంపతుల చిత్ర పఠాన్ని అందించి సత్కరించారు. ఈ కార్యలో విశ్రాంతి ఉద్యోగులు సిర్ల సూర్యనారాయణ, ఎర్నాగుల సింహాద్రి, కర్ణిక రవి గాంధీ, మన్మథరావు, బొడ్డేపల్లి గిరి, బమ్మిడి వెంకటరావు, దవల కృష్ణారావు ఆకుల గౌరి ల తో పాటు ప్రముఖ వ్యాపార వేత్తలు కోరాడ రాంప్రసాద్, తంగుడు సుధాకర్, కండ్యాన పెద్రాజు ఇప్పిలి రవి తదితరులు పాల్గున్నారు.

## ఐతం ఎం సి ఎ విద్యార్థులకు సేల్స్ ఫోర్స్ గ్లోబల్ సర్టిఫికెట్




**టెక్కలి, జూలై 5, మేజర్‌న్యూస్:** ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎం సి ఎ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న 61మంది విద్యార్థులకు సేల్స్ ఫోర్స్ గ్లోబల్ సర్టిఫికేషన్ ఆన్ ఏజెంట్ ఫోర్స్ స్పెషలిస్ట్ క్యాంపస్ కార్పొరేట్ కనెక్ట్ కోర్సుకు గాను ఆ సంస్థ రిసోర్స్ పర్సన్ ఆర్ వి శివప్రసాద్ వారి, సహకారంతో ఈ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వీ వీ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ ఎస్ శ్రీనివాసరావు,శిక్షణ హెడ్ ఎస్ శ్రీకాంత్ ,ఏం సి ఎ హెఒ డి డాక్టర్ టి నరేష్, లు అభినందనలు తెలిపారు.

## 10న మెగా టీచర్ పేరెంట్ మీటింగ్

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం,జూలై 5, మేజర్‌న్యూస్:** మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ ను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈ నెల 10న మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్ లో శనివారం మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ పై సంబంధిత అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, విజన్ డెవలప్‌మెంట్ అధికారులు, ఈఆర్వోలు మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ ఏర్పాటులలో సహకరించాలని తెలిపారు. ఆ రోజు నాటికి విద్యార్థులందరికి యూనిఫారంలు, కిట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ రోజున విద్యార్థులంతా యూనీఫారంలు ఉండేటట్లు చూడాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిన మేరకు మొక్కలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలో మొక్కలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం సక్రమంగా నిర్వహించుటకు కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను ఆహ్వానించాలని ఆదేశించారు. తల్లికి వందనం పై ఆయన అడిగి వివరాలు తెలుసుకున్నారు. మండల, జిల్లా స్థాయి షైనింగ్ స్టార్స్ పాఠశాలలో ఉంటే వారితో మాట్లాడించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో 2638 ప్రభుత్వ,389 ప్రైవేటు పాఠశాలల ఉన్నాయని, జూనియర్ కళాశాలల్లో 94 ప్రభుత్వ , 71 ప్రైవేటు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుండి అందిన ఆదేశాలలో సూచనలన్నీ పాటిస్తూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్ కుమార్, డిఎఫ్ఓ వెంకటేష్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓ కృష్ణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఉద్యానవన శాఖ ఎడి ప్రసాదరావు, ఆర్ఐఓ పి. దుర్గారావు, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, ఏఓ సూర్యనారాయణ, డిఈఓ కార్యాలయం ఎడి, సర్వ శిక్షా అభియాన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంను విజయవంతం చెయ్యాలి

## – జిల్లా కలెక్టర్ విజయ్కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10 న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తలిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, తల్లికి వందన అమలుపై శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో డిఅర్వో వై. సత్యన్నారాయణ రావు, సీపిఓ. జి.రామారావు, డి.వి.ఈ.ఓ. వినోద్ బాబు తో కలిసి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎం ఈ ఓ లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, అటవీ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన జిల్లాలోని 1955 పాఠశాలలు , జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నామని స్పష్టం చేసారు. జిల్లా లో సుమారు 1. 87 లక్షల మంది పాఠశాల విద్యార్థులు మరియు సుమారు 25 వేల మంది జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉన్నారన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, గిరిజన, సాంఘిక, వెనకబడిన తరగతుల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాలలను, జూనియర్ కళాశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థుల తలిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పండగ వాతా వరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కూడా ఈ పి టి ఎమ్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో నున్న 134 జూనియర్ కళాశాలల నుండి 24,781 మంది విద్యార్థులు వారి తల్లి, తండ్రితో సహా హాజరు కానున్నట్లు తెలిపారు. పిల్లలే ఆహ్వానాలను తల్లి దండ్రులకు అందిస్తారని, ఆహ్వానం తో పాటు ఒక ఫార్మాట్ ను కూడా ఇస్తారని, తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి ఇస్తారని పేర్కొన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభ ను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుంద న్నారు. కార్యక్రమాల పర్యవేక్షణ కు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీ లను నియమించడం జరుగుతుందని, జిల్లా స్థాయి లో డిఅర్వో ఆధ్వర్యం లో ఒక కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# బుద్ధ అవతారంలో శ్రీ జగన్నాథ స్వామి



**కశింకోట, జూలై 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కసింకోట వడ్డీ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జగన్నాథుని రథోత్సవాలలో భాగంగా స్వామివారు శనివారం బుద్ధ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని స్వామి వారికి పూజలు, భజనలు, పారాయణాలు జరిపారు. రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో రేజేటి మారుతి, రేజేటి చక్రవర్తి, రేజిటి కన్నబాబు ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# అప్రోచ్ రహదారులతో అవస్థలు

## ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు



**చింతపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా ఎత్తైన ప్రధాన రహదారి నుంచి సమీపంలోని గ్రామాలకు వెళ్లే మార్గాలలోని అప్రోచ్ రహ దారులతో ద్విచక్ర వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని రౌ రింతాడ గ్రామస్తుడు పండా కృష్ణ అన్నారు. శనివా రం ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతం లో జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టడం సంతోష దాయకం అయినప్పటికీ, ఆ ప్రధాన రహ దారి నుండి పక్క గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి మార్గ మైన రౌ రింతాడ సమీపంలోని అప్రోచ్ రహదారిని అసంపూ ర్తిగా వదిలిపెట్టడంతో ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.


# ఆదర్శ రైతులకు శత శాతం రాయితీపై రాగి ,మినీ కిడ్స్ పంపిణీ

**చింతపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** ఆదర్శ రైతులకు శత శాతం రాయితీ పై అందిస్తున్న రాగి మినీ కిడ్స్ ను ఆదర్శ రైతులు సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు.



జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా అధిక దిగుబడి, అధిక పోషకాలు నిచ్చే ఇంద్రావతి, వేగవతి రాగి మినీ కిడ్స్ ను రైతు భరోసా కేంద్రాల ద్వారా మండలంలోని ఆదర్శ రైతులకు శత శాతం రాయి తీపై ఇచ్చి ఈ రెండు రకాల సాగును ప్రోత్సహించు టకు 233 కిట్స్ ను మండలం లోని 233 మంది రైతు లకు 100 శాతం రాయితీ పై అంది స్తున్నారు. ఇంద్రావతి లో క్యాల్షియం, ఐరన్, జింక్ వంటి పోషకాలు అధి కంగా ఉంటాయన్నారు.పోషక లోపం తో బాధపడుతున్న వారు ఈ పంట సాగుచేసి ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చు నని అన్నారు. మన గిరిజన రైతులు ఈ అవకాశం ను అందిపుచ్చుకుని సాగు చేసి ఈ విత్తనాలను అభివృద్ధి చేసి వీటి సాగును పెంచాలని వ్యవ సాయ అధికారి కోరుతున్నారు. ఈ రెండు రకాలు ఖరీఫ్ మరియు రబీలో సాగుకు అనుకూలమని , పంటకాలం 100 నుండి 120 రోజులు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



**పద్మనాభం, జులై 5, మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పద్మనాభం జంక్షన్ లో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఈ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఇది స్పెషల్ డ్రైవ్ లో విజయనగరం నుండి సింహాచలం ఆనందపురం వెళ్లే మార్గంలో గల వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వారం శనివారం, ఆదివారంలో ఈ స్పెషల్ ట్రైను నిర్వహిస్తామని సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు.

# అరకులోయలో ఆకాశాన్నంటుతున్న ధరలు: ఎమ్మెల్యే




**అరకులోయ, జూలై 5, మేజర్‌న్యూస్:** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అంద చందాల అరకులోయలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక మండల ప్రజా పరిషత్ పురాతన సమావేశ మందిరంలో నియోజకవర్గ విజన్ కార్యచరణ పథకం (సి వి ఏ పి) సమావేశం శనివారం నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటైన ఈ ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన అరకు లోయలో నిత్యావసర వస్తువుల ధరలు కొండెక్కుతున్నాయన్నారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోతుండడంతో మధ్యతరగతి కుటుంబాలు తట్టుకోలేకపోతున్నారని ఆయన వాపోయారు. సామాన్యుడు పెరిగిన ధరల వివరాలు తెలుసుకొని బిత్తరపోయి ఇంటి ముఖం పడుతున్నట్టు తెలుస్తోందన్నారు.బియ్యం, పప్పు,నూనె, పసుపు, కారం, పంచదార వంటి నిత్యావసర సరుకుల ధరలతో పాటు కూరగాయల ధరలు సైతం మార్కెట్లో విపరీతంగా పెరిగిపోయాయని ఆయన వివరించారు.అదేవిధంగా హెూటల్ లలో అల్పాహారం, భోజనం ధరలే కాకుండా మోటారు వాహన అద్దె ధరలు, లాడ్జింగ్ లు, రిసార్ట్ల ధరలు కూడా కూడా పెరిగిపోవడం పట్ల నిరుపేద కుటుంబాలు నానా అవస్థలు పడుతున్న ట్టు తెలుస్తోందని ఆయన విచారం వ్యక్తం చేశారు.అరకులోయలో ఇష్టారాజ్యంగా వ్యాపార లావాదేవీలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం తగదని ఆయన పేర్కొన్నారు. ఈ ధరల నియంత్రణకు అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధరలను కట్టడి చేసే అంశంపై అధికారులు దృష్టి సారించకపోతే పేదలు బలైపోతారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అంతకుముందు నియోజకవర్గం పరిధిలో సి వి ఏ పీ కింద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొరతో కలిసి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బంగారు కుటుంబాల ఏర్పాటు,2047 నాటికి నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని రేగం.మత మత్స్యలింగం.ఎస్.దొన్నుదొర అధికారులకు సూచించి ప్రోత్సహించారు.సి వి ఏ పి ను పక్కాగా తయారు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర అధికారులను కోరారు.స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. లవరాజు మాట్లాడుతూ సి వి ఏ పి యూనిట్ అమలులో భాగంగా రెండు ఎన్జీవోల నామినేటెడ్ అంశాన్ని సమావేశం ముందు పెట్టారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్. లోకేశ్వరరావు,తహసిల్దార్ ఎం.వి.వి.ప్రసాద్,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లక్ష్మి, నియోజకవర్గం పరిధిలోని ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**చింతపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** మన్య ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ బలో పేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన ఆయనను ఆ పార్టీ కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్ గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ లక్కీ భాస్కరరావు, జీకే వీధి మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్, గిరిజన మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కు కన్వీనర్ నందోలి శివకుమార్ లతో కలిసి విశాఖపట్నంలోని పిఠాపురం కాలనీలో ఆయన స్వగృహంలో



పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాధవ్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక జడ్పి టిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలలో బిజెపి బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. ప్రతి పంచాయతీలోనూ బిజెపి బలపడే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించినట్లు జైతి ప్రభాకర్ తెలిపారు.

## మెగా పిటిఎంలో విట్నస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలి

**- యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ డిమాండ్**

**శ్రీకాకుళం, జూలై 5, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలలో ఈనెల 10వ తేదీ జరిగే మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారిచేత వీడియోలు తీయించి అప్లోడ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కిశోర్ కుమార్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లండ బాబూరావు, బమ్మిడి శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల విద్యాభివృద్ధి మీద, పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల మీద మాట్లాడుకోవడానికి 17 రకాల కమిటీలు, ఫోటోల అప్లోడ్ లు, విట్నస్ అధికారులు ఇంత తతంగం అవసరమా? వారు ప్రశ్నించారు. పి.టి.ఎం. కార్యక్రమాన్ని డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం సరికాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా దీనిని మార్చాలని యుటియఫ్ కోరుతున్నదని వారు పేర్కొన్నారు. బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ దానికి భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగిస్తుందని వారు విమర్శించారు. పాఠశాల ప్రారంభమయిన నెల రోజుల లోపే యోగా పేరుతో వారం రోజులు, పి.టి.ఎం. పేరుతో మరో వారం రోజులు బోధన సమయాన్ని హరిస్తున్నారని వారు విమర్శించారు. ఒక ప్రక్క విద్యార్థుల ఔట్పుట్ కోసం పర్యవేక్షణ అధికారులు పాఠశాలలకు వస్తారని చెబుతూ మరోప్రక్క బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులని తిపుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా, బోధనేతర కార్యక్రమాల పేరుతో ఒత్తిడికి గురి చేసే విధానాన్ని ఉపసంహరించు కోవాలని యుటియఫ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల సమయంలో బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను వినియోగించు కునేటట్లు చూడాలని, మెగా పి.టి.ఎం.లో విట్నస్ అధికారి నియామకాన్ని తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళితే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

## సి ఎన్ జి ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**శ్రీకాకుళం, జూలై 5, మేజర్‌న్యూస్:** సి ఎన్ జి ( కంప్యూటరైజెడ్ నేచురల్ గ్యాస్ ను) ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. 80 అడుగుల రహదారిలో గల పౌర సరఫరాల సంస్థ పెట్రోల్ బంకులో సి ఎన్ జిని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎన్జీ వలన పొల్యూషన్ ఉండదని చెప్పారు. సిఎన్జీ కిలో 91 రూపాయలన్నారు. వాహనాలకు ఫిల్ చేసే ముందు, జాగ్రత్తలు పాటించాలన్నారు. బంకు వద్ద 450 కేజీల నిల్వ ఉంటుందని వివరించారు. టెక్కలి వద్ద సిఎన్జీ ఏర్పాటు చేయాలని ఇండియన్ ఆయిల్ కంపెనీ యాజమాన్యానికి మంత్రి ఆదేశించారు. టెక్కలిలో సిఎన్జీ ఏర్పాటుకు ఇప్పటికే అనుమతులు తీసుకున్నట్లు అర్జీడ్ కృష్ణమూర్తి చెప్పారుఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, ఆంధ్ర, తెలంగాణ, జార?ండ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , రీజనల్ హెడ్ డి. సుధాకరరావు , పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వేణుగోపాల్ , శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు కలమట వెంకటరమణ మూర్తి , మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు చౌదరి నారాయణ మూర్తి (బాబ్జి) , నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోయిన రమేష్, ఇండియన్ ఆయిల్ కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు త్వరితగతిన చేయండి

**ఐటీడిఏ పీఓ యశ్వంత్ కుమార్ రెడ్డి**




**కొత్తూరు, జూలై 5, మేజర్‌న్యూస్:** ఐటిడిఏ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలో చేపడుతున్న మారమ్మత్తుల పనులు త్వరగా పూర్తి చేయాలని సీతంపేట ఐటీడి ఏ పీఓ యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. కొత్తూరు మండలంలోని లబ్బ గొట్టిపల్లి ఆశ్రమ పాఠశాల లు ఆయన సందర్శించారు.తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని గదులు మరమ్మత్తులు చేయాలని అన్నారు అదేవిధంగా మరుగు దొడ్లు పరిశుభ్రం గా ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయుల కు సూచించారు. ఉపాధ్యాయులు సిబ్బంది అధికార్లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో 152 కేసులు పరిష్కారం




**కోటబొమ్మాళి, జూలై 5, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిని అధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించగా మొత్తం 152 కేసులు పరిష్కరించారు. అందులో సివిల్ కేసులు - 4, ఎగ్జిక్యూషన్ పిటిషన్ - 1, చెక్ బౌన్సింగ్ కేసులు - 2, క్రిమినల్ కేసులు - 25, ప్లీ బార్గయినింగ్ ద్వారా రాజీ అయిన కేసులు - 35, క్రిమినల్ అడ్మినిషన్స్ - 85 ఉన్నాయి. వీటి ద్వారా రూ. 18 లక్షలు పరిష్కరించబడినట్లు తెలిపారు. ఈ అదాలత్ లో కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఇతర న్యాయవాదులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

**- పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్)**



**గాజువాక, జూలై 5, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో ప్రభుత్వం ఎర్పడి ఏడాది పాలనలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు సిద్ధార్థ నగర్లో రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ వార్డు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అర్హులకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరాలు మరియు ప్రభుత్వ పాలనపై అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, జాన్ రమేష్,బలిరెడ్డి నాగేశ్వరావు, దాలయ్య, ఏటీయన్ మూర్తి, పోతల కృష్ణ, సుందర్ సునీల్,సత్యనారాయణ, మూర్తి, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మెలియాపుట్టి, జూలై 5, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం ప్రవేవపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్య క్రమంలో నెర వేర్చుతూ.. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంటోందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పింఛను పెంచి పేదలకు ఆర్థిక భరోసా కల్పించా మన్నారు. పాఠశాలలు ప్రారంభమైన రోజునే 'తల్లికి వందనం' ద్వారా విద్యార్థులకు నగదు సాయం అందించి నట్లు పేర్కొన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గించామన్నారు. మరోవైపు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ భావితరాల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దుక్క శంకర్ రెడ్డి, గాలి రామకృష్ణారెడ్డి, బి .చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫలములతో వైభవ వెంకటేశ్వర స్వామికి అలంకరణ



**కోటబొమ్మాళి, జూలై 5, మేజర్‌న్యూస్:** శనివారం ఫలములు, కూరగాయలతో అలంకరించారు. ఆదివారం ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని గుంజలోవలో వెలసిన శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామికి భక్తులు తెచ్చిన పండ్లు కూరగాయలతో అలంకరించినట్లు ఆలయ ధర్మకర్తలు పేడాడ చిరంజీవులు, భారతి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించారు.

## నీట్‌లో "మెరిసిన ఆణిముత్యం" వైశ్యరాజు గీతిక



**నరసన్నపేట, జూలై 5, మేజర్‌న్యూస్:** నీట్ లో మెరిసిన ఆణిముత్యం వైశ్యరాజు.గీతిక అని, ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగితే, తప్పకుండా నిర్దేశించుకున్న గమ్యానికి చేరుకుంటారని శర్వాని విద్యాసంస్థల వ్యవస్థాపకులు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ అందవరపు.సూరిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వైశ్యరాజు.నారాయణ రాజు (నక్క అప్పన్న) మనుమరాలు, నరసన్నపేట వైశ్యరాజు.వెంకట అమ్మన్నరాజు, లక్ష్మి పుత్రికైన వైశ్యరాజు. గీతిక నీట్ -2025 ఫలితాలలో "527" మార్కులుతో అల్ ఇండియా రాంక్ సాధించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చిందని, కష్టపడి, ఇష్టపడిచదివి ఉత్తమ రాంక్ సాధించటం హర్షణీయమన్నారు. అనంతరం గీతికను వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పూజలందుకున్న కండువాతో సన్మానించి, జ్ఞాపికతో అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గీతికా కుటుంబ సభ్యులు, మాజీ సుడా చైర్మన్ కోరాడ.చంద్రభూషణ గుప్త, ఎంపీటీసీ వైశ్యరాజు. కేశవరాజు, పొట్నూరు. పృథ్వి రాజ్, కోరాడ. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై గిరిజనులకు అవగాహన



**అరకులోయ, జూలై 5, మేజర్‌న్యూస్:** వాతావరణంలో చోటు చేసుకుంటున్న పెను మార్పుల కారణంగా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గిరిజనులను స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు కోరారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆయన గిరిజనులకు విజ్ఞప్తి చేశారు.జోరుగా కురుస్తున్న వానలతో గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎంపీడీవో ఎ.లవరాజు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో శనివారం పర్యటించి అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఆరోగ్య సంరక్షణ పై గిరిజనులకు అవగాహన కల్పించారు.కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలని, నిల్వ పదార్థాలు భుజించరాదని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నివాస గృహాల ముంగిట చెత్తచెదారాలు నిల్వ ఉండకుండా చూడాలని గన్నెల,రామకృష్ణ నగర్, అమలగుడ తదితర గ్రామాల్లోని గిరిజనులకు సూచిస్తూ ప్రచారం నిర్వహించారు.

# తెదేపా మండల అధ్యక్షునిగా పూర్ణచంద్రరావు

## ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నిక



**చింతపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షునిగా కిల్లో పూర్ణచంద్రరావు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ప్రతి మండలానికి ఒక పరిశీలకున్ని నియమించి ప్రతి పంచాయితీ లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, గ్రామ కమిటీలు నియమించారు.గ్రామ కమిటీల నియామకం అనంతరం శని వారం పాడేరు నియోజక వర్గ తెదేపా ఇంచార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, నియోజకవర్గ పరిశీలకుడు బుద్ధా జగదీశ్, మూడు మండ లాల ఎన్నికల అధికారి వెంకట రమణ, చింతపల్లి మండల పరిశీలకుడు దాసుబాబుల సమక్షంలో చింతపల్లి మండల పార్టీ అధ్యక్ష ఎన్నిక నిర్వహిం చగా ఆ పదవికి కిల్లో పూర్ణ చంద్రరావు పేరు మాత్రమే పరి శీలనకు రాగా ఆయన ఎన్నిక ను పరిశీలకులు ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ కార్యక్రమం లో ఆ పార్టీ సీనియర్ నాయ కుడు చల్లంగి లక్ష్మణ రావు, గోల్లోరి మంగు, బండారు గంగరాజు, లోతుగెడ్డ సర్పంచ్ చింతల సునీల్, లోతు గెడ్డ, తమ్మంగుల ఎంపీటీసీ సభ్యు లు పీ బాబురావు, అప్పారా వు, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద రావు, చింతపల్లి మండలం లోని 17 పంచాయి తీల గ్రామ కమిటి అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శులు, నాయ కులు గెమ్మెలి అబ్బాయి నాయుడు, ఆంద్రాబు లక్ష్మణ్, పరమేశ్వర రావు, పురుషోత్తం, సుదర్శన్, కుందూరు వెంకటరావు, యస్వంత్, కేశవ నాయుడు, అనిల్, సాయి, కృష్ణ మూర్తి, మహేంద్ర, చింత పల్లి మండల తెదేపా నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతకు శక్తి యాప్ ఆయుధం

## కళాశాల విద్యార్థినులకు ఉమెన్స్ సేఫ్టీ,
## శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు



**చింతపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** నేటి యువతదే, రేపటి భవిత. వారి భద్రత సమాజ శ్రేయస్సుకు శక్తి యాప్ అవసరం. ఈ నినాదాన్ని నూటికి నూరు శాతం నిజం చేస్తూ, మహిళా భద్రత పట్ల నిబద్ధతను చాటుతూ చింతపల్లి పోలీసులు ఒక చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్,చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు స్థానిక సి ఐ వినోద్ బాబు సూచనలతో,స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థినుల భద్రతే లక్ష్యంగా, ఉమెన్స్ సేఫ్టీ మరియు శక్తి యాప్ లపై అవగాహన సద స్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించిన స్థానిక ఎస్.ఐ వెంకటేశ్వరరావు విద్యార్థిను లకు మహిళల భద్రతకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను, చట్టపరమైన హక్కులను వివరించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూనే, వాటిని ధైర్యంగా ఎదుర్కొనేందుకు తీసుకోవా ల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న పోలీస్ సేవలు, హెల్ప్‌లైన్ నంబర్ల గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శక్తి యాప్ గురించి ఇచ్చిన వివరణ. ఆపదలో ఉన్నప్పుడు కేవలం ఒక బటన్ నొక్కడం ద్వారా పోలీసులకు సమాచారం చేరేలా రూపొందించ బడిన ఈ యాప్ ప్రాముఖ్యతను, అది పనిచేసే విధానాన్ని యువతకు ఆయన వివరించారు.ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానం, దానిలోని ఫీచర్లు, అత్యవసర పరిస్థితుల్లో అది ఎలా ప్రాణ రక్షణ అవుతుందో ప్రత్యక్షంగా చూపించి విద్యార్థి నుల్లో స్ఫూర్తి నింపారు. పోలీసులంటే కేవలం శాంతి భద్రతలను పరిరక్షించేవారు మాత్రమే కాదు, సమాజానికి అండగా నిలిచే మిత్రులని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు పోలీసులు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో, వారి సంరక్షణకు ఎంత అంకిత భావంతో పనిచేస్తున్నారో ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క రూ అవగాహన చేసుకోవా లన్నారు. ప్రతి విద్యార్థిని మొహంలో కనిపించిన ఆత్మవిశ్వాసం ఈ సదస్సు విజయానికి నిదర్శనమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాతావరణం మార్పులతో ప్రబలుతున్న వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## చిన్నపిల్లల వైద్యనిపుణురాలు ప్రభావతి



**చింతపల్లి, జూలై 5, మేజర్‌న్యూస్:** వాతావరణ మార్పు లతో ప్రబలుతున్న వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏరియా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణు రాలు ప్రభావతి అన్నారు. వివిధ రుగ్మతలతో ఆసు పత్రిలో చేరిన చిన్న పిల్లలను, వైద్య సిబ్బందితో కలిసి ఆమె నిశితంగా పరిశీలించారు. చింతపల్లి మండలం కిన్నెర్ల గ్రామానికి చెందిన బాలుడు యశ్వంత్ ,జ్వరానికి గురై ఫిట్స్ రావడం తో బాలుడు తల్లిదండ్రులు హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. దీంతో ఆసుపత్రి వైద్యాధికారులు చిన్నారికి మెరుగైన వైద్యం అందించడం తో పాటు, వారికి ఉన్న సమస్య లను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వారికి మెరు గైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరి శుభ్రత పాటించకపోవడం, వాతా వరణ మార్పుల కారణంగా చిన్న పిల్లలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉంద న్నారు. చిన్న వయసు నుండే పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత పాటించే లా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే.కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, వేడి పదార్థాలను భుజించడం వంటి అలవాట్లు చేయాలన్నారు. చిన్నపిల్లల విషయం లో ముఖ్యంగా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేతో ఓబిసి జాతీయ అధ్యక్షుడు పోతల..

## ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు



**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** హైదరాబాదు ఎల్ బి స్టేడియం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ సింహ గర్జన సభ కు ప్రత్యేక ఆహ్వానితుడు గా ఏఐసిసి అధ్యక్షుడు కార్గే ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకోవడం జరిగింది.అదే విమానంలో ఓబీసీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ పోతల ప్రసాదు నాయుడు కూడా కార్గే తో ప్రయాణం చేయడం విశేషం. ఆ సమయంలో అనేక విషయాలపై కార్గే తో ముఖాముఖి గా చర్చించరు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 14 లక్షల మంది 26 బీసీ కులాలు ఉన్నప్పటికీ రాష్ట్రం విడిపోయి తెలంగాణ ఏర్పడిన సందర్భంలో 26 బీసీ కులాలను బీసీ లో ఉండకుండా ఓసి కులాలుగా మార్చడం. ఇలా జరగడం వల్ల అధికారులు చేసిన పొరపాటుకు 14 లక్షల మంది బీసీ కులస్తులు అన్యాయమై పోవడమే కాకుండా చదువుకున్న విద్యార్థులకు గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి చదువుకున్న విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ ఏర్పడి సుమారు 11 సంవత్సరాలు అయినప్పటికి ఈరోజు వరకు 26 బీసీ కులాలపై ఓ బి సి ఆల్ ఇండియా అధ్యక్షుడు పోతల ప్రసాదు నాయుడు పోరాటం చేస్తూనే ఉన్నాని ఖర్గే కి తెలిపారు ఈ విషయం పై గతంలో రాహుల్ గాంధీ కూడా మాట ఇవ్వడం కూడా జరిగిందని అదే విషయంపై అధికారులు చేసిన పొరపాటును మళ్లీ తిరిగి ఆ 26 కులాలను ఓసి కులము నుండి మళ్లీ బీసీ కులంలో చేర్చాలని ఏఐసీసీ అధ్యక్షుడు కార్గే ను కోరడం జరిగిందన్నారు.ప్రసాదు నాయుడు లేవనెత్తిన అంశాలకు సానుకూలంగా స్పందించారన్నారు. ఎల్ బి స్టేడియంలో మీటింగ్ ముగించుకొని మళ్లీ అదే విమానంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీ కి వెళ్లారు.

# జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం..

## సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు!

**విశాఖపట్నం, జూలై 5, మేజర్‌న్యూస్:** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో




అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో! ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాంద్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటో విజయశాంతి సీరియల్ని తప్పకుండా చూడండి! కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంద్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ మీరూ తప్పక చూడండి!